ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

నేడు నిర్మల్, గద్వాలలో
రాహుల్ సభలు



● 2లో

ఆదివారం 5 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 45 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ముక్కు నేలకేసి రాసేందుకు సిద్ధంగా ఉండు..





- కేసీఆర్ కు రేవంత్ రెడ్డి సవాల్
- ఆగస్ట్ 15లోగా రుణమాఫీ చేస్తాం
- తెలంగాణకు మామ అల్లుళ్ల పీడ విరగడ ఖాయం
- బీజేపీ, బీఆర్ఎస్ లు రెండూ ఒక్కటే
- ఒకరేమో చిల్లి గవ్వ ఇవ్వరు..
- మరొకరేమే ఏడు లక్షల అప్పుతో టోకరా
- ఈ ఫైనల్ ఎన్నికల్లో గుజరాత్ టీమ్ ను చిత్తు చేస్తాం..



**కొత్తగూడెం, మే 4 (అక్షరం న్యూస్)**

రైతు భరోసా అందిస్తే ముక్కు నేలకు రాస్తావా? అని కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పోరాటాల చరిత్ర ఖమ్మం ఎప్పుడూ ముందు వుంటుందన్నారు. 1969 తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం అయిందన్నారు. 2014, 18, 23 మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించారన్నారు. కేసీఆర్ ని దుర్మార్గుడని ముందే గుర్తించిన జిల్లా ఖమ్మం అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు రఘురామిరెడ్డి, బలరాం నాయక్‌లకు మద్దతుగా కొత్తగూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. నయవంచన, నక్కజిత్తుల, కాలకూట విషము అయిన కేసీఆర్ ను ముందే పసిగట్టినది ఖమ్మం జిల్లా అన్నారు. ఖమ్మం జిల్లా మిగిలిన జిల్లాలకు ఆదర్శం అన్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తాను ఎక్కువగా జోక్యం చేసుకోనని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి కార్యకర్త ఒక్క ముఖ్యమంత్రిగా వుంటారని, వాళ్ళే ప్రచారానికి నాయకత్వం వహిస్తారని తెలిపారు. దేశ రాజకీయాలకు ఖమ్మం జిల్లా దిక్సూచి అన్నారు.

ఖమ్మం స్థానం నుంచి నామా గెలిస్తే సంకీర్ణంలో కేంద్ర మంత్రి అవుతారని కేసీఆర్ అంటున్నారని..కేంద్రంలోని ఏ సంకీర్ణ ప్రభుత్వంలో కేసీఆర్ చేరతారని రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ బీజేపీలో చేరతారని తాము మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కేంద్రంలో బీజేపీ చేసిన అన్ని చట్టాలకూ బీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తున్నాయన్నారు. ఢిల్లీలో తెలంగాణను తాకట్టు

మిగతా 2లో..



## తెలంగాణకు అన్యాయం చేస్తే.. నా ప్రాణాలను బలి పెట్టి అయినా పోరాడతా

**రామగుండం, మే 4 (అక్షరం న్యూస్)**

ముఖ్యమంత్రిని నిలదీస్తే అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ నీ గుడ్లు తీసుకుని గోలీలు ఆడుతా.. నీ పేగులు మెడలేసుకుంటా.. నీ లాగుల తొండలు సొర్రకొడతా.. నిన్ను జైల్లో పెడతా అంటున్నాడని పేర్కొన్నారు. జైళ్లకు కేసీఆర్ భయపడతాడా? అని ప్రశ్నించారు. తాను జైళ్లకు భయపడి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అని అడిగారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ‘ అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల రెసిడెన్షియల్ పాఠశాలల పెట్టినం. ఇవాళ వాటిని చూసే దిక్కులేదు.

మిగతా 2లో..



## వచ్చే ఐదేళ్లు అవినీతిపై కొరడా..

- అవినీతిపరుల మాస్కులను ఎన్డీయే ప్రభుత్వం తొలగించింది
- అవినీతి ఊబిలో ఇండియా కూటమి నేతలు
- పాక్ విషయంలో గత కాంగ్రెస్ సర్కారు మెతకవైఖరి
- ఉగ్రదాడుల వేళ ఆ దేశానికి ప్రేమలేఖలు పంపింది: మోదీ

సిసయీ, పలాము(ఝార్ఖండ్), మే 4: దేశంలోని అవినీతిపరుల మాస్కులను ఎన్డీయే ప్రభుత్వం తొలగించివేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. అవినీతికి పాల్పడినవారందరూ వచ్చే ఐదేళ్లలో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అవినీతిపరులకు మద్దతుగా ప్రతిపక్ష ఇండియా కూటమి ర్యాలీలు చేస్తోందని ఎద్దేవా చేశారు. ఝార?ండ్‌లోని లోహర్‌దగా, పలాము నియోజకవర్గాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘అవినీతికి పాల్పడినందుకు ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి(హేమంత్ సోరెన్) కటకటాలపాలయ్యారు.

మిగతా 2లో..



## కోటలోనే ఉండే చక్రవర్తి మోదీ..

### ఆయన ప్రజలకు ఎప్పుడో దూరమయ్యారు: ప్రియాంక గాంధీ



● 2లో

## గిర్రున తిరుగుతున్న కరెంటు మీటర్లు

**గ్రేటర్ డిస్కంలో అత్యధిక విద్యుత్ వినియోగం గతంలో లేని విధంగా ఒక్కరోజే 89.71 మిలియన్ యూనిట్ల వాడకం**



ఒకవైపు ఎండలు మండుతుంటే.. మరో వైపు ఇండ్లల్లో కరెంటు మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. ఒక్క క్షణం కరెంటు లేకపోయినా ఇంట్లో ఉండలేని పరిస్థితి.

మిగతా 2లో..

## మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దు: కేటీఆర్



సిరిసిల్ల: బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేత కార్మికులకు ఉపాధి ఉండేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇప్పుడు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ వల్ల తెలంగాణకు ఒక్క రూపాయి కూడా లాభం జరుగలేదని విమర్శించారు. పార్టీ నేతలు తుల ఉమ, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కలిసి సిరిసిల్ల

మిగతా 2లో..

## ముక్కు నేలకేసి రాసేందుకు
# సిద్ధంగా ఉండు..

పెట్టింది కేసీఆరేనని అన్నారు. కారు కారా?నాకు పోయిందని, ఇక బయటకు వచ్చే సమస్య లేదన్నారు. తెలంగాణకు అన్యాయం, ద్రోహం చేసింది బీజేపీ అన్నారు. తెలంగాణ ఏర్పాటును మోదీ అవమానించారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి గట్టి వ్యక్తి కాబట్టి కేసీఆర్ ఎన్ని అప్పులు చేసినా రైతు బంధు, జీతాలు ఇస్తున్నారన్నారు. మే 9న అమర వీరుల సాక్షి వద్ద అప్పులపై చర్చ పెడుదాం రమ్మంటూ కేసీఆర్ కు రేవంత్ ఆహ్వానం పలికారు..కాగా, కేసీఆర్ ను నమ్మి మోసపోవద్దు అంటూ బీఆర్ఎస్ ఎంపీ, ఖమ్మం అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు సూచించారు%ొ%. ఆ కుటుంబాన్ని నమ్మవద్దంటూ హితవు పలికారు..

ఇదిలా ఉంటే సెమీ ఫైనల్ లో బీఆర్ఎస్ నీ ఓడించామని, మే 13 ఫైనల్స్ లో గుజరాత్ టీంను ఓడించాలన్నారు. మీ రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఆగస్ట్ 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి సిద్దిపేటలో హరీష్ కు బుద్ధి చెప్తామన్నారు. హరీష్ రావు పారిపోదామని ప్లాన్ వేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దింపుడు కళ్లెం ఆశ మాత్రమే అని, ఆ ఆశతో ఉపయోగం కూడా లేదన్నారు.

నమ్మించి మోసం చేయడంలో కేసీఆర్‌ను మించిన వారు లేరన్నారు. డిసెంబర్ 3న వచ్చినవి సెమీఫైనల్ ఫలితాలు మాత్రమే అని.. ఈ నెల 13న జరిగే ఫైనల్స్‌లో తమదే విజయం అని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందామని సీఎం రేవంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని.. అత్యధిక మెజార్టీతో గెలిచే స్థానంగా ఖమ్మం నిలుస్తోందని కాంక్షించారు.

పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది బీజేపీయే అన్నారు. తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చిన బీజేపీని కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. రూ.7లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ తమకు అప్పగించారని, ఆయనకూ ఈ ఎన్నికల ఆఖరివంటూ పేర్కొన్నారు%ొ% ఖమ్మంలో రఘురామిరెడ్డి, మహబూబాబాద్‌లో బలరాం నాయక్ గెలవాలన్నారు.



## మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దు: కేటీఆర్

పట్టణంలో కేటీఆర్ ఎన్నికల ప్రచారం చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్లలో బీజేపీ ఏం అభివృద్ధి చేసిందే చెప్పాలన్నారు. మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దని, వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇంతకు ముందు బ్రిడ్జి కింద నీళ్లు ఉండేవని, కాంగ్రెస్ వచ్చింది నీళ్లు లేకుండా పోయాయని విమర్శించారు. కాళేశ్వరం, మిడ్‌మానేరు ప్రాజెక్టులను కట్టించింది కేసీఆరేనని గుర్తుచేశారు.

అంతకు ముందు పట్టనంలోని రైతుబజార్‌లో ప్రచారం నిర్వహించారు. రైతులు, వ్యాపారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాము కూర్చుని కూరగాయలు అమ్ముకునేలా షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని రైతులు కోరారని చెప్పారు. దీంతో 24 గంటల్లోపు వారికి తాత్కాలిక వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందని, కేసీఆర్ ప్రభుత్వం పోయిన తర్వాత తమ వాగుల్లో నీళ్లు పోయాయని, ఓ నెల పింఛన్ కూడా రాలేదని ఆవుదర వ్యక్తంచేశారని తెలిపారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే పేదలకు బాగుంటుందని అంతా అన్నారని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారని, రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇంకా సరిగా రాలేదన్నారని తెలిపారు. వారి స్పందన చూస్తుంటే కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ మంచి మెజార్టీతో గెలుస్తారని నమ్మకముందని చెప్పారు.

# తెలంగాణకు అన్యాయం చేస్తే.. నా ప్రాణాలను బలి పెట్టి అయినా పోరాడతా

పిల్లలు విషాహారం తిని ఆస్పత్రి పాలవుతున్నారు.. కొన్నిచోట్ల చనిపోతున్నారు. అన్ని రకాల నిర్లక్ష్యం, ఒక అహంకారం, మొండి మూర? వైఖరితో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను శిక్షిస్తుంది.' అని మండిపడ్డారు. ' రైతుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్నుకొట్టింది.. రైతాంగానికి రైతుబంధు ఇవ్వలే.. సాగునీరు ఇవ్వలే.. కరెంటు ఇవ్వలే.. చివరకు వడ్లు కూడా కొంటలేదన్నారు. ఇవే పరిస్థితులు ఉంటే.. ఐదెకరాలకే రైతుబంధు వేస్తానని.. దున్నినోడికే రైతుబంధు వేస్తానని అంటారని తెలిపారు. ఐదెకరాలకే రైతుబంధు వేస్తా అంటే ఆరు ఎకరాలు, ఏడు ఎకరాలు ఉన్నోడు ఏం పాపం చేసిండు.. ఏడెకరాలు ఉన్నోడికి రైతుబంధు రావద్దా? అని ప్రశ్నించారు.

గోదావరి నదిని ఎత్తుకుని పోతా అని నరేంద్ర మోదీ అంటున్నాడు. మీకు అన్యాయం చేస్తానని మోదీ అంటుంటే.. ఈ ముఖ్యమంత్రి ఏమో ఏం మాట్లాడట్లేదు.. కృష్ణానదిని ఆల్రెడీ కేంద్రానికి అప్పగిచ్చిండు. ఇవాళ గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తా అంటే కూడా నోరు తెరవట్లేదు. కృష్ణా, గోదావరి నదులు పోతే మనల్ని ఎవరు కాపాడాలని అడిగారు. అందుకే ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలు ఉండాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడాలన్నా.. నదుల నీళ్లలో మన హక్కులు మనకు రావాలన్నా.. ఢిల్లీ నుంచి నిధులను తీసుకురావాలన్నా.. సింగరేణి ప్రైవేటుపరం కావద్దన్నా.. యథావిధిగా సంక్షేమ పథకాలు జరగాలన్నా తప్పకుండా బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలని తెలిపారు. వీటి మీద నిలదీస్తే ముఖ్యమంత్రి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని.. కేసీఆర్ నీ గుడ్లు తీసుకుని గోలీలు ఆడుతా.. నీ పేగులు మెడలేసుకుంటా.. నీ లాగుల తొండలు సొర్రకొడతా.. నిన్ను జైల్లో పెడతా అంటున్నాడు.' అని కేసీఆర్ చెప్పారు. జైళ్లకు కేసీఆర్ భయపడతాడా? అని ప్రశ్నించారు. నేను జైళ్లకు భయపడితే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా? అని అడిగారు. ఆనాడు చాలా కష్టపడి చావు నోట్లో తలకాయ పెట్టి.. 15 ఏండ్లు రాజీలేని పోరాటం చేసి.. మీ బిడ్డగా మీ దీవెనతో తెలంగాణను తీసుకొచ్చినా అని అన్నారు. తన ముందే తెలంగాణకు అన్యాయం చేస్తమంటే నా ప్రాణాలను బలి పెట్టి అయినా పోరాడతా తప్ప.. మౌనం పాటించే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. తప్పకుండా అన్ని వర్గాల ప్రజల కోసం అండగా ఉంటానని తెలిపారు.

దళిత బిడ్డల కోసం దళితబంధు తెచ్చినమని.. 1.30లక్షల మందికి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు మంజూరు చేసినమని కేసీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ డబ్బులు అన్నింటినీ వాపస్ తీసుకుందని తెలిపారు. దళితులు అర్హులు కారా? వాళ్లకు ఇచ్చిన డబ్బును ఎందుకు వెనక్కి తీసుకున్నారు? ఎందుకు వాళ్లకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. గిరిజిన బిడ్డలకు బ్రహ్మాండంగా 4.5 లక్షల ఎకరాల పోడు భూములు ఇచ్చినం.. వాళ్లకు రైతుబంధు ఇచ్చినం.. రైతుబీమా చేసినం.. ఇవాళ గిరిజన రైతులు ఎవరికీ కూడా రైతుబంధు వేయలేదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీ సోదరులకు ప్రతి సంవత్సరం రంజాన్ తోఫా పంపించినా.. ఈ సంవత్సరం రంజాన్ తోఫా వచ్చిందా? ఇఫ్తార్ విందులు జరిగినయా? అని ప్రశ్నించారు. ' వాళ్లు ఎవరినీ గౌరవించరు.. హిందువులను గౌరవించరు. ముస్లింలను గౌరవించరు.. దళితులను గౌరవించరు.. లంబాడీలు, గిరిజనులకు ఇవ్వాల్సింది ఇయ్యరు.. రైతులను ముంచుతరు.. విద్యార్థులను ముంచుతరు.' అని మండిపడ్డారు. నాలుగు నెలల్లోనే ఇంత రాక్షస పాలన జరుగుతుందని.. ఈ అన్యాయాలను అరికట్టాలంటే.. మనకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ బలం.. తెలంగాణ బలం.. బీఆర్ఎస్‌కు మీరిచ్చే శక్తి.. తెలంగాణ శక్తి అని తెలిపారు. మీ తరఫున గొంతెత్తి పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనే అని స్పష్టం చేశారు.

## కోటలోనే ఉండే
# చక్రవర్తి మోదీ..

లఖానీ (గుజరాత్), మే 4: కాంగ్రెస్ నేత, తన సోదరుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి 'యువరాజు' అంటూ ప్రధాని మోదీ ఎద్దేవా పట్ల కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా ధీటైన జవాబిచ్చారు. ప్రధాని మోదీ తన సోదరుడిని యువరాజు అంటున్నారని, అయితే ఈ యువరాజే కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4వేల కిలో మీటర్లు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను విన్నారని చెప్పారు. మోదీని ప్యాలెసలో ఉండే చక్రవర్తి అన్న ప్రియాంక.. ఆయన ఏనాడో ప్రజలకు దూరమయ్యారని విమర్శించారు. అధికారం కోసం గుజరాత్ ప్రజలను వాడుకుని, తర్వాత వారిని మరచిపోయారని ఆమె అన్నారు. శనివారం గుజరాత్‌లోని బనస్కాంత లోక్‌సభ నియోజకవర్గంలోని లఖానీ వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడారు. "ప్రధాని నరేంద్ర మోదీ ప్యాలెసలో ఉంటారు. ఆయనను ఎప్పుడైనా టీవీలో చూశారా? ఆయన దుస్తులు చాలా శుభ్రంగా, వెంట్రుకలు చెక్కుచెదరకుండా ఉంటాయి. మీ కష్టాలు, ద్రవ్యోల్బణంతో మీపై అధిక భారం పడేది ఆయన ఎలా అర్థం చేసుకుంటారు?" అని ఆమె అన్నారు.

రాహుల్ గాంధీని భారత్‌కు తదుపరి ప్రధానిని చేయాలని పాకిస్థాన్ తహతహలాడుతోందని, కాంగ్రెస్ అధికారం కట్టబెడితే మంగళసూత్రాలు, ఆభరణాలు దోచుకునేందుకు ఎక్స్‌రే మిషన్లను వాడతారంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యల పట్ల ప్రియాంక మండిపడ్డారు. భారత్‌లో ఎన్నికలు జరుగుతుంటూ పాకిస్థాన్ గురించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ 55 ఏళ్లు అధికారంలో ఉందని, ఎక్స్-రే మిషన్‌ను ఉపయోగించి ఎప్పుడైనా గేదెలు, ఆభరణాలను దొంగిలించిందా.. అని ఆమె ప్రశ్నించారు.దేశ ప్రధాని హోదాలో ఉండి ఆయన దిగజారి మాట్లాడుతున్నారన్నారు. రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమూల్, బనాస్ డెయిరీ వంటి కోఆపరేటివ్ రంగాలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు బీజేపీ నేతలు ఆ రంగాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందని ప్రియాంక ఆందోళన వ్యక్తం చేశారు.

# వచ్చే ఐదేళ్లూ అవినీతిపై కొరడా..

అవినీతికి పాల్పడినవారందరూ వచ్చే ఐదేళ్లలో చట్టపరమైన చర్యలు ఎదుర్కొంటారు. పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన ఇండియా కూటమి నేతలు అవినీతిపరులకు మద్దతుగా ఢిల్లీ, రాంచీలలో సహా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అదే వారి నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తోంది' అన్నారు. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ పట్ల గత కాంగ్రెస్ ప్రభుత్వం మెతక వైఖరి అవలంభించిందని మోదీ విమర్శించారు. ఈ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వాలని పాక్ నేతలు కోరుకుంటున్నారని చెప్పారు. 'గతంలో ఉగ్రవాదులు స్వేచ్ఛగా అమాయకులను చంపేసేవారు. నాటి ప్రభుత్వాలు పాకిస్థాన్‌కు ప్రేమ లేఖలు రాసేవి. వాటికి స్పందనగా పాకిస్థాన్ మరింతమంది ఉగ్రవాదులను పంపేది. కానీ, మీ ఒక్క ఓటు బలంతో నేను ఇక చాలని చెప్పాను. నేటి కొత్త భారతదేశం పత్రాలు ఇవ్వదు. ఇంట్లోకి దూరి కొట్టింది' అన్నారు. ఇటీవల మిలటరీ సమర్థ చర్యలు పాకిస్థాన్‌ను కోలుకోకుండా చేశాయని, దీంతో అంతర్జాతీయ సాయం కోసం ఆ దేశం వేడుకుంటోందని మోదీ ఎద్దేవా చేశారు. 'సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడి పాకిస్థాన్‌ను వణికించాయి.

దీంతో ఆ దేశం ఏడుస్తూ ప్రపంచమంతా తిరుగుతోంది. కాపాడండి.. కాపాడండి.. అని అరుస్తోంది' అన్నారు. గిరిజన జిల్లాల వెనుకబాటుకు కాంగ్రెసే కారణమని మోదీ నిందించారు. ఓటు బ్యాంకు కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టులపై చర్యలు చేపట్టలేదన్నారు. యూపీఏ పాలనలో గిరిజన చిన్నారులు పోషకాహార లోపంతో చనిపోతుంటే ఆహారధాన్యాలు గిడ్డంగుల్లో ముక్కిపోయేవని విమర్శించారు. ఇప్పుడు ఆ రాజకుటుంబం ఏమి చెప్పినా.. పేదలకు ఉచిత రేషన్ పంపిణీని భూమిపైనున్న ఏ శక్తీ అడ్డుకోలేదన్నారు. ఇదే మోదీ గ్యారెంటీ అని చెప్పారు.

## గిర్రున తిరుగుతున్న
# కరెంటు మీటర్లు



బయటికి వెళ్లినా సెగలు కక్కుతున్న ఎండ వేడిమిని తట్టుకోలేకపోతున్నారు నగర వాసులు. దీంతో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్‌లు ఇలా అన్నీ రోజంతా పనిచేస్తుండటంతో విద్యుత్ వినియోగం రోజు రోజుకు రికార్డు స్థాయిలో నమోదవుతోంది. అందుకు తాజా నిదర్శనం మే నెల ప్రారంభమైన 3 రోజుల్లోనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక రోజును మించి మరో రోజు విద్యుత్ వినియోగం నమోదవుతోంది.

మే 3న గతంలో ఎన్నడూ నమోదు కాని విద్యుత్ వినియోగం 89.71 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. మార్చి నుంచి మొదలైన విద్యుత్ వినియోగం మే నెలలోనూ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. గతేడాదిలో ఇదే సమయంలో మే నెల 1,2,3 తేదీల్లో నమోదైన విద్యుత్ వినియోగం, ఫీక్ అవర్ డిమాండుతో పోల్చితే విద్యుత్ వినియోగం అత్యధికంగా వృద్ధిరేటు 69.20 శాతం నమోదు కాగా, డిమాండులో 58.37 శాతం నమోదైందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఇదే తీరుగా ఎండల తీవ్రత ఉంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 100 మిలియన్ యూనిట్లు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ రావాలి

రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ రావాలి, దేశంలో రాహుల్ ప్రధాని కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రిజర్వేషన్లపై సర్జికల్ స్ట్రైక్ కు సిద్ధమవుతున్న మోడీ ని చిత్తుగా ఓడించాలని అన్నారు.బిజెపికి 2/3 మెజారిటీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని హిందుత్వాన్ని వ్యాపారంగా మార్చుకుంటున్న బిజెపితరిమి కొట్టాలని పిలుపునిచ్చారు కెసిఆర్ కుట్రలు గమనించే కమ్యూనిస్టులు కాంగ్రెస్ కు మద్దతును ఇస్తున్నారని పదేళ్ల పాటు కాంగ్రెసుదే అధికారంఉంటుందన్నారు. నేతకానీ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాట్లు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మోడీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు బండి కరీంనగర్ కు తెచ్చింది ఏం లేదు అన్నారు. గడిచిన 10 ఏళ్లలో నరేంద్ర మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా రాజారాంపల్లి, సిరిసిల్ల లో కాంగ్రెస్ జన జాతర సభ నిర్వహించారు. ఆశేష జనవాహినిని ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సహా ఏ విభజన హామీ కూడా నెరవేర్చని అసమర్థ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటును అవమానించేల మోడీ మాట్లాడారని, తలుపులు మూసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, తల్లిని చంపి బిడ్డను బతికించారని అవహేళన చేసిన ఘనుడు మోడీ అంటూ విమర్శలు గుప్పించారు.

ఓట్ల కోసం హిందుత్వాన్ని వ్యాపారం చేసుకుంటున్న నీచమైన పార్టీ బిజెపి అంటూ ధ్వజమెత్తారు. దేవుని బొమ్మ చూపించి ఓట్లు అడుక్కునే నీచ రాజకీయాలు ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. అయోధ్యలో రాముని కళ్యాణం పూర్తి కాకముందే అక్షింతలు ఇంటి ఇంటికి పంపించి సంప్రదాయాలు మంటగలిపారని వ్యాఖ్యానించారు.

మనమందరం రాముని భక్తులం కాదా? మనం పండగలు చేసుకోవడం లేదా? గ్రామ దేవతలకు కల్లు కోడి కోయలేదా మనకా హిందుత్వం గురించి రాముని గురించి బిజెపి వాళ్ళు చెప్పేది అంటూ విమర్శించారు. రిజర్వేషన్లపై సర్జికల్ స్ట్రైక్ చేసి రద్దు చేసేందుకు మోడీ సిద్ధమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి 2/3 మెజారిటీ ఇస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారు. అందులో భాగంగానే 400 సీట్లు సాధించాలని మోడీ పదే పదే ప్రచారం చేస్తున్నాడని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని నేను ఆరోపిస్తే నాపై కేసులు పెట్టి నోటీసులు పంపారు.



కేసులకు భయపడే వ్యక్తిని కాదు. ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కోసం ఎన్ని కేసులు పెట్టినా భరిస్తానని పునరుద్ఘాటించారు. బిజెపి బిజెపి జనగణను వద్దంటుంది. బీసీల రిజర్వేషన్ పెంచాలని బిసి జన గణన చేపట్టి బహుజనులకు న్యాయం చేయాలని రాహుల్ కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో బీసీ జన గణనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానించిన మోడీని స్థానిక ఎంపీ బండి సంజయ్ ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదు అందుకే బండికి ఓటేయాలా అంటూ ప్రశ్నించారు. ఆనాడు అర గుండు బండిని పూర్తిగా గుండు అరవింద్ ను ఓడించారు. తెలంగాణ ప్రజలు వివేకవంతంతో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. బిజెపిని ఓడిస్తేనే రిజర్వేషన్లు కొనసాగుతాయని అందుకోసం మీరందరూ కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించాల్సిన సమయం ఆసన్నమైందనిఅన్నారు. మనం గెలవాలంటే బిజెపి ఓడాలి అందుకోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా వీరోచితంగా పోరాడాలని సూచించారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయాలను పునికి పుచ్చుకున్న వాళ్ళం అన్నారు. అందుకే ప్రజాస్వామ్యం ఫరుడవిల్లెల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

కెసిఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో పలు పార్లమెంట్ స్థానాల్లో బిజెపి బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్స్ అయ్యాయి అంటూ ఆరోపించారు. వాళ్ల గోడ మీద కాకి మా గోడ మీద వాలిన కాల్చిపడేస్తాం అన్నారు. రాబోయే ఎన్నికల్లో హంగు వస్తే తాము ప్రభుత్వంలో చేరుతామని చెప్తున్నారు అంటే వారి కుమ్మక్కు రాజకీయాలు తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇండియా కూటమిలోకి బిఆర్ఎస్ ను రానీయమంటూ కుండబద్దలు కొట్టారు.

కెసిఆర్ కుట్రలు గమనించే కమ్యూనిస్టులు కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి నెల రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు బాసటగా నిలిచామని పేర్కొన్నారు. రామప్ప శివుని సాక్షిగా ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్నల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకున్నానని వివరించారు.కరీంనగర్ చైతన్యవంతమైన జిల్లా చొక్కా రావు ఎమ్మెస్సార్ లాంటి ఉద్దండులైన వారిని గెలిపించారు. తెలంగాణ ఆకాంక్ష కోసం కేసీఆర్ ను సైతం గెలిపించారు. అదే కేసీఆర్ ను మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పారు. సెమీ ఫైనల్లో కేసీఆర్ ను ఓడించిన మీరు ఫైనల్ లో మోడీని ఓడించి దేశాన్ని సురక్షితంగా ఉంచాలని కోరారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ లను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని సీఎం కోరారు.రాజారాంపల్లి, సిరిసిల్ల జనజాతర వేర్వేరు సభలలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ అది శ్రీనివాస్,ఎమ్మెల్యేలు విజయరమణారావ్, రాజ్ ఠాకూర్, వివేక్, వినోద్, ప్రేమ్ సాగర్ రావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ,పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు లతో పాటు కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నిర్మల్, గద్వాలలో
# రాహుల్ సభలు

హైదరాబాద్, మే 4 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం రాష్ట్రానికి రానున్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రం, జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లిలలో జరిగే బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ సభలకు హాజరవుతారు. నిర్మల్ కలెక్టరేట్ రోడ్డులో ఉన్న క్రషర్ గ్రౌండ్‌లో ఉదయం 11 గంటలకు బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు మంత్రి సీతక్క విలేకరులకు చెప్పారు. నిర్మల్, ముథోల్, బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల నుంచి 65 వేల మందిని రాహుల్ సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. గద్వాల జిల్లా ఎర్రవల్లిలో నిర్వహించే సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం అధికారులు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కాగా, ఈ నెల 9వ తేదీన కూడా రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలోని సరూర్‌నగర్‌లో లేదా కరీంనగర్‌లో నిర్వహించే కాంగ్రెస్ సభలో ఆయన పాల్గొంటారని సమాచారం. అలాగే ఈ నెల 10వ తేదీన ప్రియాంక గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్నట్లు తెలిసింది.

# వచ్చే వారం నుంచి పంట నష్టపరిహారం పంపిణి..

హైదరాబాద్‌రైతులకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది.. వచ్చే వారం రైతులకు నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించింది. ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.10 వేలు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల వానల కారణంగా మార్చిలో 10 జిల్లాల్లో 15,812 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు వ్యవసాయశాఖ నిర్ధారించింది. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.. ఇప్పుడు ఆ మొత్తాన్ని వచ్చే వారం నుంచి ఆయా రైతుల ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపింది

# బిఆర్ఎస్ పార్టీతోనే జహీరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే షిండే





**మద్నూర్ /మే 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ గా గాలి అనిల్ కుమార్ అన్ని వర్గాల ఆశీర్వాదం గెలువడం ఖాయం అని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తెలిపారు. శనివారం రోజున మద్నూర్ ఉమ్మడి మండలంలోని లింబుర్, పెద్ద ఎక్లరా, పెద్ద తడుగుర్ గ్రామాలలో బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఓటర్లను అవగానా కల్పించడం జరిగింది. రాబోయే మే 13 తేదీన కారు గుర్తుకు ఓటు వేసి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఆశీర్వాదలు అందించాలని కోరారు. గ్రామాలలో బి. ఆర్. ఎస్. పార్టీ ప్రచారంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికార పీఠం దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ రైతులకు రైతు బంధు అందాకా అనేక రైతులు అప్పుల పాలు కావడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో బి. ఆర్. ఎస్. ప్రభుత్వం లో అన్ని వర్గాలకు సమూచిత స్థానం కల్పించి రైతన్నలకు పెద్ద పీఠ వేయడం జరిగిందని తెలిపారు. రైతులు పంటలు పందించుకోవడానికి వారికి రైతు బంధు అందించి పంట అధిక దిగుబడి కోసం సహాకారాలు అందించడం జరిగిందని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఓటర్లు ఎవరి పాలన లో ఎవరు ప్రజలకు లబ్ధిచ్చెకర్చుడం జరిగిందో అర్థం చేసుకొని జహీరాబాద్ ఎంపీ గా ఎన్నికల బరిలో నిల్చున్న సామజిక వర్గానికి చెందిన సింహం లాంటి విశాలమైనా మనస్సు ఉన్న గాలి అనిల్ కుమార్ కు ఓటు వేసి గెల్పించాలని కోరారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు గ్రామాలకు మహర్దాషాలు, గ్రామ ప్రజలకు అన్ని రకాలుగా సదుపాయాలు, సౌకర్యాలు కలుగే విధంగా, గ్రామాలకు రోడ్డు వ్యవస్థలు, ప్రతి ఇంటి ఒక ఉద్యోహన వనం లాగా ఏర్పడే విధంగా ప్రతి ఇంటి చుట్టూ ముట్టు మొక్కలు నాటి ప్రకృతిని పెంపోదించిన విషయాన్నీ గ్రామాలలో తెలిపారు. జహీరాబాద్ ఎంపీ గా నన్ను ఆశీర్వదించండి నేను జహిరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి కోసం, ఇక్కడ ప్రాంత ప్రజల యొక్క సమస్యలు పార్లమెంట్ దృష్టికి తీసుకోవెల్లి జహీరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి కోసం పాటు పడటం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలలో ప్రజలు, బి. ఆర్. ఎస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, నియోజక వర్గం యువ స్ఫూర్తి హరీష్ షిండే కు శాలువా, పుష్పగుచ్చం అందించి సన్మానాలు చేయడం జరిగింది. ఎన్నికల ప్రచారా కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే షిండే, ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, మద్నూర్ మండల బి. ఆర్. ఎస్. అధ్యక్షుడు బన్సీ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మాల్వార్ గోవింద్, పాకాల్వార్ విజయ్ కుమార్ మైనారిటీ నాయకులు కలిం పటేల్, సుల్తాన్, మధుకర్ పటేల్, కంచిన్వార్ హన్మాండ్లు, ఉమ్మడి మండలాల బి. ఆర్. యస్. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో స్వర్ణోత్సవాలు









**ఖమ్మం/ వైరా మే 4 (అక్షరంన్యూస్)**

భారతదేశంలో డాక్టర్ మోహన్ సింగ్ మెహత ఆధ్వర్యంలోనే కమిటైన సిఫారసు మేరకు మొట్ట మొదటగా కృషి విజ్ఞాన కేంద్రంను పాండిచ్చేరి 1974 మర్చి 21న తమిళనాడులో స్థాపించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు మన దేశంలో731 కృషి విజ్ఞాన కేంద్రం కేంద్రాలను ఉన్నాయి. కృషి విజ్ఞాన కేంద్రాలు ముఖ్యంగా రైతులకు వ్యవసాయం అనుబంధ రంగాలలో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యని పెంపొందించడమే కాకుండా జిల్లాలోనే రైతుల యొక్క సాంఘిక మరియు ఆర్థిక అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయి. రైతులకు నూతన వంగడాలను పండించి అందించడమే కాకుండా క్షేత్ర పరిశీలనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం పత్రిక మాధ్యమాల ద్వారా సలహాలు మరియు సూచనలు అందించడం ద్వారా రైతులకు సేవ చేయడం జరుగుతుంది. నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు నేర్పుతారు. కృషి విజ్ఞాన కేంద్రంలో స్వర్ణోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు నేరుగా వరి వితే పద్ధతి, అధిక సాంద్రత పత్తి సాగు, చిడపిడల యాజమాన్యం శిలల అభివృద్ధి యాజమాన్యం పై శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో
రైతులు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ఎటువంటి లబ్ధి పొందారు అనే దానిపై కూడా వారు మాట్లాడారు.
ఆ తర్వాత కృషి విజ్ఞాన కేంద్రంతో జరుగుతున్న క్షేత్ర ప్రదర్శనలుకు సందర్శించి
ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె రవి కుమార్, శాస్త్ర వేత్తలు పణీశ్రీ, కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది విద్యార్థులు తదితరులు దార్థులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగలను విజయవంతం చేయాలి. నాయిని రాజేందర్ రెడ్డి.



హన్మకొండ జిల్లా /కాజీపేట్ /అక్షరం న్యూస్ :వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు గౌరవ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య వరంగల్ పశ్చిమ లో జరిగే కార్నర్ మీటింగ్లో పాల్గొననున్నారు. ఉదయం కాజీపేట చౌరస్తా, సాయంత్రం 4 గంటలకు హన్మకొండ గోకుల్ నగర్ మరియు సాయంత్రం 6 గంటలకు హనుమాన్ నగర్ డబ్బాల్ వద్ద కార్నర్ మీటింగ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.డివిజన్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేసారు.

## గౌతమి నగర్‌లో రామగుండం ఎమ్మెల్యే పాదయాత్ర



**జ్యోతి నగర్ మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిగౌతమి నగర్ 39డివిజన్ నుండి పాదయాత్ర చేస్తూ గడప గడప కు తిరుగుతూ ,జిల్లా అధికారా ప్రతినిధి బేద్రం రాజిరెడ్డి సునీతా డివిజన్ అధ్యక్షులు అసిఫ్ ఖాన్ ఆధ్వర్యంలో పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరుపున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం రాత్రి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గారికి చేతి గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని కోరారు10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీ %డ% బి.ఆర్.ఎస్ పార్టీలను తరిమి కొడదాం.. అని పిలుపునిచ్చారు.నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పన కాంగ్రెస్ తోనే సాధ్యం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు : మాజీ ఎమ్మెల్యే.చల్లా ధర్మారెడ్డి



హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /నడికుడు మండలం /అక్షరం న్యూస్ :వరంగల్‌లో వంద శాతం విజయం బీఆర్ఎస్‌దేనని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.శనివారం నడికూడా మండలం,వరికోల్,పులిగిల్ల,రాయపర్తి,నర్సక్కపల్లి,నడికూడా గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారిగా సమావేశాలు నిర్వహించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ లో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని అన్నాడు.మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో అధికార కాంగ్రెస్‌పై విఫలమైందని అన్నారు.ఇప్పటికే ఆ పార్టీపై ప్రజాగ్రహం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదని విమర్శించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నాడు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని అన్నాడు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి,నాయకులు నందికొండ గణపతిరెడ్డి,నందికొండ జైపాల్ రెడ్డి,భీముడి నాగిరెడ్డి,తిప్పర్తి సాంబశివ రెడ్డి,నల్లెల లింగమూర్తి,గురిజపల్లి ప్రకాష్ రావు,మేడిపల్లి శోభన్, సుదాటి వెంకటేశ్వర్ రావు,చందా కుమారస్వామి,మాజీ ఎంపిటిసిలు,సర్పంచులు,యూత్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యం తో మహిళ మృతి

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ మే4(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మాజీ కేంద్ర మంత్రివర్యులు వారి మాతృమూర్తి లక్ష్మీబాయి (100) అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల 45 నిమిషాలకు అరవింద హాస్పిటల్ వరంగల్ లో తుది శ్వాస విడిచారు వారు మరణించిన వార్త తెలియగానే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిలోనయ్యారు వారు స్వర్గలోకంలో వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన బలరాం నాయక్ కు వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ లక్ష్మీబాయి అమ్మకు సంతాపం తెలిపి వారికి ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటిస్తూ... జోహార్ లక్ష్మీబాయి ఈకార్యక్రమంలో కొత్తగూడ మండలం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర నాయకులు, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీలలో 1,53,000 స్వాధీనం చేసుకున్న పోలీసులు





**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ మే4(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండల కేంద్రంలో సీఐ బాబురావు . కొత్తగూడ. ఎస్సై దిలీపు గూడూరు ఎస్సై -2 విశ్వతేజ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడ మండలానికి డబ్బులు వస్తున్నాయిని సమాచారం మేరకు గాదే వాగు సమీపంలో పోలీస్ లు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా ఉండడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్ష 53వేల నగదు ను స్వాధీనం చేసుకున్న కొత్తగూడ పోలీసులు సంబంధిత డబ్బులు జంగం మహేందర్ రెడ్డి 93000/- రూపాయలు భువనగిరి జిల్లావాసి లునావత్ పరమేష్ 60 వేల రూపాయలు కొత్తగూడ మండలం దుర్గారావ్ గ్రామానికి చెందినవారు రూపాయలను పంచనామా చేసి ములుగు కలెక్ట్ గ్రీవెన్స్ సెల్ కి పంపించారు

## క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలి..

### విజేతలకు బహుమతులు అందించిన..స్వామీ గుగులోతు బిచ్చాసాధు, బాదావత్ సైదులు నాయక్



**ఖమ్మం/ వైరా మే 4 (అక్షరంన్యూస్)**

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని స్వామీజీ ప్రముఖ పూజారి గుగులోతు బిచ్చా సాధు, ఉప్పల్ చలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ అన్నారు. గ్రామంలో వెంకటేశ్వర స్వామి, బుడియా బాపు, ఆంజనేయస్వామి వారి జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి దాత గుగులోతు శ్రీను 5016, ద్వితీయ బహుమతి దాత గుగులోతు నాగేశ్వరరావు 3016లను అందించిన బిచ్చసాదుజి, సైదులు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కరపత్రాల దాత బాధావత్ శోభన్ ను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఇటువంటి పోటీలను ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ ప్రతినిధులను, దాతలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, బాధావత్ శోభన్, గుగులోతు శ్రీను నాయక్, గుగులోతు నరసింహారావు, గుగులోతు మంగ్య, అజ్మీర నగేష్,తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రఘునాధపల్లిలో దుర్గామాత
# రెండవ వార్షికోత్సవ ఉత్సవాలు

## ఎల్లమ్మకు ఘనంగా పట్నాలు









జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 4: దుర్గామాత రెండవ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శనివారం రఘునాథపల్లి గ్రామంలోని మహిళలు అంతా కలిసి పోచమ్మ, ముత్యాలమ్మ,ఎల్లమ్మ, మైసమ్మ,దుర్గామాత అమ్మవార్లకు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఎల్లమ్మ దేవాలయం ముందుపట్నం వేశారు,భక్తులు పట్నాన్ని తొక్కిభక్తి చాటుకున్నారు,సాయంత్రం మొదలైన ఉత్సవాలు అర్ధరాత్రి వరకు డప్పుచప్పుళ్లు,శివసత్తుల పూనకాల నడుమ దుర్గామాత ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు.తెల్లవారే వరకు ఆలయం వద్ద భక్తులు బైండ్ల పూజారులు,డుబ్బులోళ్లు చెప్పిన కథలు విని భక్తులు తరించారు. ఆదివారం ఉదయాన్నే దుర్గామాత ఆలయ పూజారులు గావు పట్టడంతో గ్రామస్తులు కోళ్లు, మేకలు బలిచ్చారు. మద్యాహ్నం దుర్గామాతకు ప్రతి ఇంటి నుండి మహిళలు ఒడి బియ్యం పోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు అమ్మవారికి చెల్లించుకున్నారు. పాడి పంటలతో,పిల్లాపాపలతో చల్లంగా చూడాలని దుర్గామాతను గ్రామస్తులు వేడుకున్నారు.జనం భారీగా రావడంతో ప్రధాన రహదారి జనంతో నిండిపోయా యి.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని చర్యలు చేపట్టడం జరిగింది. స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా కట్టుదిడ్డమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.దుర్గామాత ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఏ ఇంటా చూసినా బందువులతో సందడి నెలకొంది

## వడ దెబ్బతో ఎంఇఓ బత్తుల భూమయ్య మృతి



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-
వెల్గటూర్ మండల ఎంఈఓ బత్తుల భూమయ్య వడదెబ్బ తగిలి శనివారం మృతి చెందాడు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భూమయ్యను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిగా నియమించారు ఈ మేరకు శుక్రవారం ఎండపల్లి మండలంలోని రాజారంపల్లి లో కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. శుక్రవారంఎండ తీవ్రతను తట్టుకోలేక అస్వస్థతకు గురి అయ్యాడు.శనివారం ఉదయం నీరసంగా ఉందని గుండెలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలిపి కుర్చీలో కూర్చొని మృతి చెందాడు. బత్తుల భూమయ్య ఎండపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగ విధులు నిర్వహిస్తూ అదనంగా వెలగటూర్ ఎండపల్లి బుగ్గారం ధర్మపురి మండలాల్లో ఎంఈఓ గా బాధ్యతలను నిర్వహిస్తూ అందరి ప్రశంసలు పొందాడు. భూమయ్య మృతి పట్ల నాలుగు మండలాల్లోని నాయకులు ఉపాధ్యాయులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## గడప గడపకు కాంగ్రెస్ నేతల ప్రచారం.





సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),మే 4, అక్షరం న్యూస్.
సుల్తానాబాద్ పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, తో పాటు నాలుగో వార్డ్ ఇన్చార్జి శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ పూసాల రోడ్డులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిరుదు కృష్ణ మాట్లాడుతూ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు,కాంగ్రెస్ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కు ఓటు వేయాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు, ముస్తఫా,ఆకుల కృష్ణ. కుమార్ కిషోర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ సాయబేజ్ ఖాన్

ఓదెల /పెద్దపల్లి మే 04. (అక్షరం న్యూస్)
ఎండ తీవ్రత అధికమవడంతో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ సాయబేజ్ ఖాన్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సాహెబేజీ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలంతా ఎండ తీవ్రత వల్ల జాగ్రత్తగా ఉండాలని అత్యవసర పనుల అయితేనే తప్ప బయటకి రాకూడదని వ్యవసాయ పనులు చేసుకునే కూలీలు ప్రజలు ఉదయం 10 గంటల లోపే పనులు పూర్తి చేసుకోవాలని అత్యవసరమైతేనే బయటికి రావాలి తప్ప బయటకి వెళ్లకూడదని అదే విధంగా సాయంత్రం నాలుగు నాలుగున్నర వరకు బయటకి వెళ్లకూడదని ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల మనిషి ఎండ తాకిడికి గురై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు అదేవిధంగా ఎండకు వెళ్లి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీరు తాగకూడదని ఒక ఐదు పది నిమిషాలు కూర్చున్న తర్వాత కొంచెం గోరువెచ్చని నీళ్లు తాగాలని అన్నారు అదేవిధంగా ప్రతిరోజు ఓ ఆర్ ఎస్ గాని నిమ్మరసం గాని నిత్యం తీసుకుంటూ ఉండాలని ఏదైనా సమస్య ఏర్పడినట్లు అయితే తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అన్నారు



# వంద రోజుల్లో చేస్తా అన్న హామీలు అమలు కాలేదు.

### హామీలు అమలు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



కొడకండ్ల,మే04(అక్షరం న్యూస్):
కాంగ్రెస్ వంద రోజుల్లో చేస్తా అన్న హామీలు అమలు కాలేదని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గళం బలంగా పార్లమెంట్లో ఉండాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి,పెద్దబాయి తండ,రామన్నగూడెం,బోడొని కుంటతండా,సీఎం తండా, నిలిబండ తండా,మొండ్రాయి, గర్నితండా,మైదం చెరువు తండా రామవరం,రామేశ్వరం,పాఖాల, కడగుట్టతండా, కొడకండ్ల ఎంపీటీసీ ఒకటి మరియు రెండు,జిబి తండా,హక్య తండా గ్రామాలు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని అందుకే పార్లమెంటులో మన బీఆర్ఎస్ దళం ఉండాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మార్పు అనగానే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన్రు. రూ.2500, రూణమాఫీ,రైతు బంధు వచ్చిందా, మార్పు కావాలని అనుకున్నారు కానీ ఎట్లైంది,కరెంట్ పోతుందా నీళ్లకు గోస అయితుందా,కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని తెలిపారు.కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి,బిజెపిలో చేరిన ఆరూరి రమేష్ చేసిన మోసానికి ఓటుతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులందరూ కంకణ బద్ధులై ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్,బీజేపీ మోసాలను ఎండగడుతూ మన ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

## మామ బిబి పాటిల్ గెలుపు కోసం కోడలు వచన పాటిల్ ప్రచార బాధ్యతలు





మద్నూర్ /మే04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )
బీజేపీ పార్టీ జహిరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు కోసం కోడలు మద్నూర్ కేంద్రంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. శనివారం రోజున మద్నూర్ కేంద్రంలో బీజేపీ పార్టీ మహిళా నాయకురాలు వచన రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి బిబి పాటిల్ గెలుపులో భాగస్వామ్యం కావాలని కోరారు. వచన పాటిల్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం తో కార్యకర్తలలో నూతన ఉత్సాహం తో పాటు ఒక పండుగ వాతావరణం ఏర్పడటం జరిగింది. వచన పాటిల్ ఓటర్లను బిబి గత 10 సంవత్సరాలలో చేసినటువంటి అభివృద్ధి పనులు, నూతన బిటి రోడ్లు, కేంద్ర విద్యాలయం మంజూరు, ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా లబ్దిదారులకు ఆర్థిక సహకారం, ప్రవేటు ఆసుపత్రులలో మెరుగైన చికిత్స కొరకు వైద్యుల ద్వారా మంచి చికిత్స అందించిన విషయాలను తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రం ద్వారా రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, ప్రత్యకంగా జుక్కల్ నియోజక వర్గంలోని ఉమ్మడి మండలాలు మద్నూర్, డో%శీ%గ్లీ, జుక్కల్ మండలాల కు నూతన బిటి రోడ్లు ఏర్పర్చి గ్రామ ప్రజలకు కల్పించిన సౌకర్యాలు ఓటర్లను ఇంటింటికి వెళ్లి ఎన్నికల కరపత్రాలు పంచి కమలం గుర్తుకు ఓటు వేసి బిబి పాటిల్ కు భారీ మెజారిటీ తో గెల్పించాలని కోరారు. మద్నూర్ కేంద్రంలోని పలు విధులలో ఇంటింటికి వెళ్లి బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రచారం నిర్వహించడం జరిగింది. వచన పాటిల్ తో పాటు ఎన్నికల ప్రచారం లో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు పండిత్ రావు పటేల్, సుధాకర్ పటేల్, తుకారం, హన్మాండ్లు, తులావర్ సంతోష్, కృష్ణ పటేల్ రౌత్వర్, తదితరులు పాల్గొన్నారు.



## అప్రకటిత కరెంట్ కోతలు నివారించండి

**ఖమ్మం బీఎస్పీ ఎంపీ అభ్యర్థి యెర్రా కామేష్...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్త గూడెం /మే 4/అక్షరం న్యూస్ :

నియోజకవర్గంలో అప్రకటీత విద్యుత్తు కోతలను నివారించాలని ఖమ్మం బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోనే కొత్తగూడెంలో రికార్డు స్థాయిలో ఎండలు మండిపో తున్నాయని చంటి పిల్లలు, ముసలి వారు ఎండలకు ఉక్కపోతలకు బయట ఉండే పరిస్థితులు లేవని ఇంట్లో ఉందమనుకుంటే పగలు, రాత్రి అనే తేడా లేకుండా రోజుకు 20సార్లకు పైగా అప్రకటీత విద్యుత్తు కోతలు విధిస్తున్నారని గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో 132/33 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్ మంజూరు జరిగి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. తక్షణమే విద్యుత్తు అదికారులు,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విద్యుత్తు కోతలను నివారించాలని కోరారు

## చొప్పదండి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా గొల్ల గట్టయ్య నియామకం



చొప్పదండి /కరీంనగర్,మే 04 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం బీజేపీ ప్రధాన కార్యదర్శి గా గొల్ల గట్టయ్య నియామకం అయ్యారు. ఆర్నకొండ కు చెందిన గట్టయ్య తన భార్య గొల్ల సునంద ను 2019 లో ఎంపీటీసీ గా బీజేపీ నుండి గెలిపించుకున్నారు. ఈ సందర్భంగా గట్టయ్య మ్సాట్లాడుతూ తనను నియమించిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తన నియామాకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలు అందరికి ధన్యవాదములు తెలిపారు. అలాగే రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలుపుకు తన వంతు కృషి చేస్తానని, అలాగే పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.

## వడదెబ్బతో మరణించిన రైతు పిల్లల విద్యకి భరోసా ఇచ్చిన ఎంపీ

**మృతుడు ఐతరవేణి రాజేశం పిల్లల విద్యకి భరోసా ఇచ్చిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**



చొప్పదండి /కరీంనగర్ మే 04 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం రాగంపేట గ్రామము లో ఐతరవేణి రాజేశం అనే రైతు వడ దెబ్బ తో చనిపోయాడు. అయితే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రైతు కుటుంబాన్ని పరమార్శించి, రైతు రాజేశం కొడుకు,కూతురు విద్య కొరకు , కాలేజీ కొరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎంపీ వెంట రాగంపేట ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, రాగంపేట గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీ గెలుపు కృషి చేయాలి

- మాజీ సర్పంచ్ మాదాసి సతీష్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 4 అక్షరం న్యూస్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపుకు కృషి చేయాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ అన్నారు. మండల కేంద్రంలో పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజనవెన సదయ్య మరియు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆదేశాలతో పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ ఎన్నికల ఇంటింటా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాట్లాడుతూ కేంద్రంలో సుస్థిరమైన బలమైన ప్రభుత్వం ఏర్పడాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బాడుగు బలహీన వర్గాలకు నిరుద్యోగులకు ఉద్యోగాలుకు అన్ని వర్గాల ప్రజలుకు మేలు జరుగుతుంది అని తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధాసి సతీశ్ , మాజీ ఎంపీటీసీ మొండయ, కల్వల శ్యామ్,దంతనపల్లి సంతోష్,ధర్మయ్య, రాజశేఖర్,రామస్వామి,మద్దుల నరేష్ ,మెట్టు శ్రావణ్,బందెల శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జన్మదినోత్సవ వేడుకలు





నల్గొండ /అడవిదేవులపల్లి /మే 4 /అక్షరం టౌన్ న్యూస్ :

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జన్మదినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కూరగాయలు పంపిణీ చేయడం జరిగిందిమరియు సాయంత్రం గ్రామస్తులకు పులిహోర,మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి నరసింహారావు సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి వెంకటేశ్వర్లు, మున్నా వెంకటేశ్వర్లు ఎన్ ఎస్ యు మండల అధ్యక్షులు గొడుగు హనుమయ్య, మట్ట సైదయ్య కోరబోయిన రామయ్య,పాశం లక్ష్మయ్య, బీసీ సెల్ అధ్యక్షులు రావుల నాగేశ్వరరావు,అన్నెబోయిన మల్లికార్జున్, పసుపులేటి అజయ్ ,పాతులోతు వినోద్,సాయం సతీష్, పోషమళ్ళ నరేష్,చెన్న బోయిన శ్రీకాంత్,గొడుగు సైదయ్య,ఇండ్ల నాగయ్య,యశ్వంత్,వినయ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఎల్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన వారి కుటుంబాన్ని పరమార్శించిన ఎంపీ



పరామర్శించిన ఎంపీ బండి సంజయ్ కుమార్

చొప్పదండి /కరీంనగర్,మే 04 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని ఆర్నకొండ కు చెందిన భోగ లక్ష్మన్ భార్య, భోగ లత వడ దెబ్బకు మరణించగా వారి ఇంటికి వెల్లి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట రాగంపేట ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్దపాక తాజా,మాజీ సర్పంచ్ గోపు విజయ్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



శంకరపట్నం/కరీంనగర్/మే (అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. మత్స్యకారులతో మాట్లాడుతూ కాళేశ్వరం జలాలతో చెరువులను నింపి చేప పిల్లలను పంపిణీ చేసి మత్స్యకారులకు జీవన ఉపాధి కల్పించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బోయిన్పల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి, తిరుపతిరెడ్డి పులికోట రమేష్ ముదిరాజ్ అధ్యక్షుడు భూమ రవీందర్,డైరెక్టర్ భూమ సంపత్, భూమ శ్రీనివాస్, నూనెకంటి రాజు, వేణు,పులికోటి మహేందర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని సత్కరించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



ఖమ్మం/తల్లాడ మే 4 ( అక్షరంన్యూస్)

కొత్తగూడెం: స్థానిక ప్రకాశం మైదానంలో శనివారం నిర్వహించిన జనజాతర సభకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సత్కరించారు. సభా వేదికపై సీఎంకు శాలువా కప్పారు. ఈ సందర్భంగా కాసేపు మాట్లాడి ప్రచార సరళిని వివరించారు.

## కాచాపూర్ లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం



శంకరపట్నం/కరీంనగర్/మే 4(అక్షరం న్యూస్)మండలంలోని కాచాపూర్ గ్రామంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదని ప్రజలకు తెలియజేస్తూ కరీంనగర్ మరింత అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుని ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి తిరుపతి,గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపల్లెలో బి ఆర్ ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం.



శంకరపట్నం/కరీంనగర్/మే 4(అక్షరం న్యూస్)మండలంలోని చింతల పల్లె గ్రామంలో తాజా,మాజీ సర్పంచుల ఫోరంల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని ప్రజలకు తెలియజేస్తూ కరీంనగర్ మరింత అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మంద రమణారెడ్డి, చింతల శ్రీనివాస్, నిమ్మశెట్టి వీరస్వామి, పో రెడ్డి మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, అల్లెపు రాజయ్య, చింతల రమేష్, సంజీవ్, బొంతల హరీష్, జంగిలి శ్యామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను గెలిపించాలి



శంకరపట్నం/కరీంనగర్/మే 4 (అక్షరం న్యూస్)కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు కోరారు. మండలంలోని ఎరడపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ కలకుంట్ల రంజిత్ రావ్, మండలాధ్యక్షుడు గంట మైపాల్, గ్రామశాఖ అధ్యక్షులు రాజశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

## బీటి రెన్యువల్ రోడ్లు పూర్తి చేయాలి

- రోడ్లు పూర్తి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి.
- శంకరపట్నం జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ మీట్.



శంకరపట్నం/కరీంనగర్/మే 4(అక్షరం న్యూస్)2020లో మంజూరు చేసిన బీటి రోడ్ల నిర్మాణానికి సుమారు 4 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని శంకరపట్నం జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని ధర్మారం-వీణవంక క్రాస్- ఆముదాలపల్లి- మానకొండూరు మండలం గట్టు దుద్దెనపల్లి - ఎరడపల్లి బీటి రోడ్ల నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిధులు మంజూరు చేశానన్నారు. జిల్లాలో మరే శాఖల లేని విధంగా ఆర్ అండ్ బి లో పనులకు సింగిల్ టెండర్లు వేస్తున్నారని ఆరోపించారు. 2020లో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ జస్పాల్ సింగ్ 2022 వరకు కూడా పనులు చేయకపోవడంతో నిధులు రద్దయాయని పేర్కొన్నారు. 2022లో మళ్లీ నిధులను మంజూరు చేసినప్పటికీ అదే కాంట్రాక్టర్ పనులు చేయకుండా ఇప్పటివరకు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఆర్ఎన్బి ఎస్సీ దృష్టికి తీసుకెళ్లా పనులు చేపట్టలేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించి పనులను పూర్తి చేయించాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పులి కోట రమేష్, ఎంపీటీసీ గాండ్ల తిరుపతయ్య, టిఆర్ఎస్ నాయకులు,మాతంగి లక్ష్మయ్య,ఉమ్మెత్త సతీష్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే రాజ్యాంగ పరిరక్షణ

- కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ అంబేద్కర్ సంఘం
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 04(అక్షరం న్యూస్):

రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు . శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న రాజకీయ సమీకరణలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం, కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపినట్లు చెప్పారు. బిజెపి ప్రభుత్వం గతంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి, పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని, పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని కర్ణాటక ఎంపీ అనంత కుమార్ హెగ్డే, కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ శకావత్ తదితర నాయకులు మాట్లాడిన మాటలను దళిత బహుజనులు మర్చిపోలేరన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను మోసం చేసిన బిజెపి తమకు ఓట్లు వేయాలని అడగటం సిగ్గుచేటు అన్నారు. దళిత బహుజనుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు పలుకుతూ భారీ మెజారిటీతో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే సంకల్పంతో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన ఏకం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 17 ఎంపీ సీట్లు సాధించడమే లక్ష్యంగా, బడుగు, బహుజన ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గం బాధ్యులు పొన్నాల ఫ్రాన్సిస్, గంగారపు రవి, గిరిమల్ల చంద్రమౌళి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్.. రఘురాం సార్

**కేంద్రం.. గాడిద గుడ్డు ఇచ్చిందంటూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రదర్శన అదుర్స్**




ఖమ్మం/ తల్లాడ మే 4 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదివ్వలేదు.. ఇదివ్వలేదు అని ప్రచారం చేయడమే కాదు.. అసలు ఏమిచ్చిందో వ్యంగ్యంగా వివరించేందుకు కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి తనదైన శైలిలో ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన జనజాతర సభలో.. కేంద్ర సర్కారు రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చింది అంటూ..

రాసి ఉన్న గాడిద చిత్రం, దాని గుడ్డు ఆకృతిని ప్రదర్శించారు. కొత్త పరిశ్రమలు, రైల్వే కోచ్ లు, విభజన హామీలు అటకెక్కాయి అని సీఎం చెబుతుండగా.. ఇదిగో ఈ ఖరం గుడ్డు మాత్రమే ప్రధాని మోదీ ఇచ్చారని.. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ తో కలిసి గాడిద గుడ్డు రూపును సభకు హాజరైన వారికి చూపుతూ.. ఆలోచింపజేశారు. సూపర్..సార్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఈలలు వేశారు.

# దేశంలోనే అత్యధిక మెజారిటీ ఖమ్మం స్థానందే..





- నాటి "రావి" చరిత్రను రఘురాం రెడ్డి తిరగరాస్తారు
- ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం ..
- అసెంబ్లీ ఎన్నికలు సెమీఫైనల్ అయితే.. ఈ పోరు మనకు ఫైనల్
- కొత్తగూడెం జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సింగరేణి కాపాడుకుంటాం: ఉప ముఖ్యమంత్రి బట్టి
- ప్రజల ఓట్లే గీటురాయి: మంత్రి తుమ్మల
- బీఆర్ఎస్, బీజేపీది తెరవెనుక డ్రామా: మంత్రి పొంగులేటి

**ఖమ్మం/తల్లాడ మే 4 (అక్షరంన్యూస్)**

కొత్తగూడెం:ఈ లోకసభ ఎన్నికల్లో యావత్ దేశంలోనే కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి గ్రామ రామ సహాయం రఘు రాంరెడ్డి సాధిస్తారని ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో నిర్వహించిన జనజాతర సభకు ఆయన ముఖ్యమంత్రిగా హాజరై ప్రసంగించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి ఖమ్మం స్థాన%శీ%లో రఘురాం రెడ్డిని నిలిపారని అన్నారు. గతంలో తొలిసారి ఎంపీగా పోటీ చేసిన రావి నారాయణరెడ్డి కి జవహర్ లాల్ నెహ్రూ కంటే ఎక్కువ మెజార్టీ వచ్చిందని, ఇప్పుడు ఖమ్మం స్థానం జాతీయస్థాయిలో అత్యధికంగా మూడు లక్షల మెజారిటీ సాధించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలోనూ.. తరలివచ్చిన వామపక్ష శ్రేణులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం కు గొప్ప చరిత ఉందని,చైతన్యవంతమైనదని, రైతుల హక్కుల మీద ఘనమైన పోరాటాలు చేసిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు మనం సెమీఫైనల్ గా భావించి సక్సెస్ అయ్యామని, ఇక ఫైనల్ పోరు అయిన ఈ లోకసభ ఎన్నికల్లో ఘన విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. గుజరాత్ జట్టుకు నరేంద్రమోదీ కెప్టెన్ అయితే తెలంగాణా టీం కు రాహుల్ గాంధీ కెప్టెన్ కాబట్టి ఫైనల్ దుమ్మురేపి కప్పు గెలవాలి అన్నారు. అంతటా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రజలపైనే ఉందని, మీ రక్తాన్ని చెమటగా మార్చి ముమ్మర ప్రచారం చేయాలని కోరారు. రఘురాం రెడ్డి పక్షాన అండగా ఉ%శీ%టున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడి ప్రజల ఉత్సాహం చూస్తుంటే మీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం అనిపిస్తోంది అని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణా ఉద్యమం మొదలైందే కొత్తగూడెం నుంచి అంటూ గుర్తు చేశారు. గత ఎన్నికలను పరిశీలిస్తే.. బీఆర్ఎస్ కపట నాటకాలను ఇక్కడి ప్రజలు నమ్మలేదని తెలిపారు.

### నామా గెలిస్తే మంత్రి ఎలా అవుతాడు కేసీఆర్..?

బీఆర్ఎస్ నుంచి నామా గెలిస్తే కేంద్ర సంకీర్ణంలో మంత్రి అవుతాడు అని చెప్పిన కేసీఆర్.. బీజేపీ పంచనే ఉన్నావని ఒప్పుకున్నావు కదా అని ప్రశ్నించారు. బోర్లా పడి బొక్కలు విరిగిన కేసీఆర్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి మొత్తనికే పక్కకు నెట్టాలన్నారు.

### ఆ రోజుల్లోనే వైఎస్సార్ చెప్పారు..

"ఈ రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రి అయినా.. ఖమ్మం జిల్లాకు మాత్రం ఇక్కడ ఉన్న అందరూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ముఖ్యమంత్రులు.."అని ఆ రోజుల్లోనే దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి గారు చెప్పేవారని రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ శ్రేణులంటే గౌరవం అని అన్నారు. అంత చైతన్యవంతమైన జిల్లా కాబట్టే ..కాలకుర విషం దాచుకున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను ఇప్పటికే ప్రజలు 100 అడుగుల లోతులో పాతి పెట్టారని తెలిపారు. ఎవరితో పెట్టుకున్నా.. ఖమ్మం జిల్లా ప్రజలతో మాత్రం పెట్టుకోకు కేసీఆర్ అంటూ హెచ్చరించారు.

### మోసకారి బీజేపీని నమ్మొద్దు..

ఆనాడు..తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్పుడు.. తల్లిని చంపి బిడ్డను బతికించారు.. అని బీజేపీ కూసిందని, ఇప్పుడు తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు.కొత్త ఫ్యాక్టరీ లు, రైల్వే కోచ్ లు రాష్ట్రం అడిగితే..కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు.

భద్రాద్రి రాముడి సాక్షిగా చెబుతున్నా..

### అన్నీ అమలు చేస్తాం..

రైతు భరోసా పథకం ద్వారా 7.5 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగింది. మిగతా నాలుగు లక్షల రైతులకు త్వరలోనే రైతు భరోసా ఇస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అప్పులు చేసినా వాటి వడ్డీలు కట్టుకుంటూ.. అందరికీ పథకాలు వర్తింపజేస్తూ, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. ఆగస్టు తొమ్మిది లోపు రైతుల రుణమాఫీ అమలు చేసి తీరతామన్నారు. అప్పుడు ముక్కు నేలకు రాస్తావా..? కేసీఆర్ అని సవాల్ విసిరారు. భద్రాచలం రాముడి సాక్షిగా .. అన్నీ అమలు చేసి చూపుతామని అభయమిచ్చారు.

### సింగరేణిని కాపాడుకుంటాం.. ఉప ముఖ్యమంత్రి భట్టి

కేసీఆర్ పాలనలో సింగరేణి నిర్వీర్యం చేశారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థను కాపాడుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా.. సింగరేణి కార్మికుల కోసం రూ. కోటి బీమా పాలసీ తీసుకొచ్చామని ప్రకటించారు. మూసివేసిన థర్మల్ పవర్ స్టేషన్ ని తిరిగి వాడకం లోకి తీసుకొచ్చి, మళ్ళీ వెలుగులు నింపుతామన్నారు. ఎక్కడా కరెంటు కోత లేకుండా సరఫరా చేస్తున్నామని, విపక్షాలు తప్పుడు ప్రచారం ఆపాలని అన్నారు. కేంద్రం లో బీ జేపీ వస్తే రిజర్వేషన్లు ఎత్తి వేస్తుందని, వాటి రక్షణకు అంతటా కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి..ఆర్థిక క్రమ శిక్షణ కనిపిస్తోందన్నారు. ఖమ్మం ఎంపీగా రఘురాం రెడ్డిని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో మన జిల్లా పాత్ర ఉండాలని కోరారు.

ప్రజల ఓట్లే గీటురాయి..: మంత్రి తుమ్మలలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..రాష్ట్ర పాలన ఎంత బాగుందో చెప్పడానికి పార్లమెంట్ ఎన్నికలే రెఫరెండం అని, ప్రజల ఓట్లే గీటు రాయి అని తెలిపారు. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలు మనం తెచ్చుకోవాలి అంటే కాంగ్రెస్ గెలవాలి అన్నారు. పంట నష్ట పరిహారం కూడా కొద్దీ రోజుల్లోనే ఇస్తామన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

### బీఆర్ఎస్, బీజేపీవి తెర వెనుక డ్రామా..

బీజేపీ కి బీ టీం గా బీఆర్ ఎస్ వ్యవహరిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. ఖమ్మంలో నామా ను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతాడని కీసీఆర్ చెప్పిన మాటను బట్టి..వారి తెరవెనుక డ్రామా బయట పడిందన్నారు. అప్పుడు సంక్షేమం మరిచి, ఇప్పుడు కర్ర పట్టుకుని జిల్లాకు వచ్చి అబద్ధాలు ఆడుతూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధీ కుటుంబమైన ఇందిరా గాంధీ మనుమడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు. ఖమ్మం లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కి..భారీ మెజారిటీ అందించాలని కోరారు.



# సోనియమ్మకు రుణపడి ఉంటా..

- ముఖ్యమంత్రి పాల్గొన్న జనజాతర సభలో
- కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

ఖమ్మం/తల్లాడ మే 4 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: తనకు ఖమ్మం లోక్ సభ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఎప్పటికీ రుణపడి ఉంటానని కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, పొంగులేటి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఉభయ జిల్లాల ఎమ్మెల్యేలు హాజరవగా.. వారి సమక్షాన ప్రసంగించారు. కేవలం 150 రోజుల్లో ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారెంటీ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. ఎన్నికల అనంతరం రుణమాఫీ, పక్కా ఇళ్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. అప్పటికే ఉన్న వాటిలో కోటి ఉద్యోగాలు పీకారని విమర్శించారు. రాముడి పేరు చెప్పి మత రాజకీయాలు చేస్తోందని చెప్పారు. మతాల చిచ్చు మనకొద్దని, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



**ప్రజలకు రఘురాం రెడ్డి ని పరిచయం చేసిన రేణుకా చౌదరి..**

ముఖ్యమంత్రి పాల్గొన్న జన జాతర సభలో సభాధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు అభ్యర్థన మేరకు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి .. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని వేదికపై నుంచి ప్రజలందరికీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అధిష్టానం ఆదేశం తో వచ్చిన ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యదిక మెజారిటీతో గెలిపించాలన్నారు. వారి ఆస్తులను ఆ రోజుల్లోనే ప్రజలకు, ప్రభుత్వానికి పంచిన గొప్ప వారని గుర్తు చేశారు. రాజ్యసభలో తాను, లోక్ సభలో రఘురాం రెడ్డి, ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉంటే రాష్ట్రానికి వచ్చే నిధులు ఎవ్వరూ ఆపలేరు అని రేణుక చౌదరి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత రామ సహాయం రఘురాం రెడ్డికి వచ్చే మెజారిటీ చూసి గల్లీ సందుల్లో ఉన్న బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదరాలి అని, అంత గొప్పగా ఫలితం ఇవ్వాలని కోరారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చే బీజేపీ మనకొద్దు...





- ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ కు పట్టం కట్టండి ..
- సత్తుపల్లి రోడ్ షోలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి..
- సాగునీటి సమస్య రానివం: మంత్రి తుమ్మల..

ఖమ్మం/తల్లాడ మే 4 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: ఈ లోక్ సభ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను మార్చాలనీ బీజేపీ కుట్ర చేస్తోంది అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రాత్రి సత్తుపల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్ లలో ప్రసంగించారు. దళిత, గిరిజన, మైనారిటీ, బడుగు వర్గాల వారు ప్రమాదంలో పడిపోతారని, అలాంటి సర్కారు మనకొద్దని అన్నారు. ఈ పదేళ్లలో మన రాష్ట్రానికి కేంద్రం చేసిందేమీ లేదని తెలిపారు. కులాల మధ్య, ప్రాంతాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. పాలన సాగిస్తున్నారన్నారు.

ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అన్నారు. ఇక కర్ర పట్టుకుని కేసీఆర్ జనం లోకి వస్తున్నారనీ, ఆయనను నమ్మే రోజులు ఎప్పుడో పోయాయని విమర్శించారు.అక్రమంగా సంపాదించిన లక్షా యాభై వేల కోట్లను దాచుకునేందు కేంద్ర ప్రభుత్వం తో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తామని ప్రకటించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటేసి రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలనీ కోరారు.

**లంకా సాగర్‌కు గోదావరి జలాలను తీసుకొస్తాం: మంత్రి తుమ్మల**

స్థానిక లంకాసాగర్ కు గోదావరి జలాలను తీసుకొచ్చి, ఇక్కడి రైతుల వ్యవసాయ భూములకు నిరందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రఘురాంరెడ్డిని ఎంపీగా గెలిపించి.. ఢిల్లీకి పంపుదామని, జాతీయస్థాయి ంలో సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు.బీజేపీ, బీ ఆర్ ఎస్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి.. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ ఖమ్మం ఎంపీ స్థానానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కోరం లేక వాయిదా పడిన సమావేశం...




శంకరపట్నం/కరీంనగర్/ మే 4 (అక్షరం న్యూస్)మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీవాణి ప్రకటించారు.శనివారం ఉదయం 11 గంటలకు శంకరపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు సమావేశ మందిరానికి ఎంపీపీ సరోజన,వైస్ ఎంపీపీ పులి కోట రమేష్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గాండ్ల తిరుపతయ్య, అధికారులు హాజరయ్యారు. గంట పాటు ఎదురుచూసిన సభ్యులు హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ సరోజన. సూచన మేరకు వాయిదా పడినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

## కూల్ వాటర్ ఫ్రీజర్ వితరణ అందజేసిన...





ఓదెల/ పెద్దపల్లి మే 04 (అక్షరం న్యూస్) శనివారం ఓదెల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వచ్చే పేషంట్ల దాహం తీర్చేందుకు అదే విధంగా ఎండాకాలం తీవ్రతరం ఆయన సందర్భంగా పేషంట్ల దాహం తీర్చేందుకు డబల్ టాప్ కూల్ వాటర్ ఫ్రీజర్ ను హాస్పిటల్కు అందించిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కూల్ వాటర్ ఫ్రీజర్ను అందించి పలువురుకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా నాన్న బిరుదు రాజమల్లు జ్ఞాపకార్థం మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఎండలు తీవ్రతరం అవుతున్న సందర్భంగా హాస్పిటల్ కి వచ్చే పేషంట్ల దాహం తీర్చడం కోసం ఫ్రీజర్ను అందించడం జరిగిందని అదేవిధంగా మా నాన్న మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని నిజంగా ఒక బీసీ నాయకుడికి పెద్దపల్లి నియోజకవర్గం లో ఎలాంటి గౌరవం ఉందో చూస్తుంటే మాకు అర్థమవుతుందని వారి సేవలను కొనియాడుతూ వారు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను కండ్లకు కట్టినట్టు కనబడుతున్నాయని ఒక బీసీ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పేద ప్రజల కోసం అనేక సేవలు చేసిన మహా నాయకుడు అని వారి పేరు మీద అనేక కార్యక్రమాలు చేస్తున్నామని ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చిన మమ్ములను సంప్రదిస్తే తప్పకుండా వారికి ఆర్థిక సాయం అందించడంలో గాని మా నాన్నగారి తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిడుగురాజమలు కుమారులు కోడల్లు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత రాధాకృష్ణ, బిరుదు శ్రీనిధి శ్రీనివాస్ ,దీప్తి అనిల్ ,సంతోష్, కుమార్తెలు రత్నకుమారి ,స్వరూప ప్రభుత్వ పాఠశాల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సాయబేజి ఖాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ చీకట్ల మొండయ్య పిట్టల రవికుమార్ పుప్పాల శంకరయ్య రాపెల్లి రాజయ్య తీర్థాల రాములు కందుల అశోక్ దొడ్ల బాపూరావు మినుగు సంతోష్

## ప్రజలు సుధీర్ కుమార్ ను ఆశీర్వదించండి

**బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడురమేష్**



జనగామ జిల్లా/ రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్) మే 4: మండలంలోని పొట్టిగుబ్బాడి తండాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ శనివారం ఇంటింటి ప్రచారం చేశారు,సందర్భంగా వారాల రమేష్ మాట్లాడుతూ వరంగల్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ భారీ మెజార్టీతోగెలవడం ఖాయం అన్నారు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తమ అభ్యర్థి విజయానికి దోహదపడతాయని అన్నారు, ప్రజలు తమ అభ్యర్థిని ఆశీర్వదిస్తారని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమం లో మండల నాయకులు గూడా కిరణ్, ఎంపీటీసీ శాగా నాగరా జు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివరాతి రాజు, జోగు శ్రీకాంత్ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభాస్ ప్రేమకథా చిత్రమ్



హైదరాబాద్,మే4(అక్షరం న్యూస్)

గడిచిన కొన్నేళ్లల్లో ప్రభాస్ సరైన ప్రేమకథలో నటించలేదు. అన్ని యాక్షన్ తరహా చిత్రాలే. ఇప్పుడు ప్రేమకథకి ముహూర్తం కుదిరింది. జులై నుంచే ఆయన కొత్త ప్రేమాయణం మొదలు పెట్టనున్నారు. ప్రస్తుతం కల్కి 2898 ఎడి', 'సలార్ 2' 'రాజాసాబ్' చిత్రాలతోపాటు కన్నప్పలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. వీటితోపాటు ఓ లవ్‌స్టోరీ చేయడానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హను రాఘవపూడి దర్శకత్వంలో.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాని నిర్మిస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ పక్కాగా సిద్ధమైనట్టు సినీ తెలిసింది. ప్రేమ ప్రధానంగా సాగే పీరియాడిక్ యాక్షన్ కథతో ఈ చిత్రం ఉండబోతున్నట్టు సమాచారం. 'సీతారామం' తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. కథానాయిక ఎంపిక పక్రియ జరుగుతోంది. మరో పక్క మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా జరుగుతున్నాయని సమాచారం. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఎ.డి' జూన్ 27న విడుదల కానుంది.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రకటన



హైదరాబాద్,మే4(అక్షరం న్యూస్)

రాజావారు రాణిగారు సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు దర్శకుడు రవికిరణ్ కోలా. కిరణ్ అబ్బవరం హీరోగా, రహస్య గోరక్ హీరోయిన్‌గా 2019లో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని నమోదు చేసింది. ఇక తన మొదటి సినిమాతోనే సక్సెస్ అందుకున్న కిరణ్, ఇప్పుడు వరుస అవకాశాలతో దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమా దర్శకుడు రవికిరణ్ కోలా తన కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రోడక్షన్స్ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ తన కొత్త ప్రాజెక్ట్‌ను రవికిరణ్ కోలాతో చేయబోతున్నట్లు గతేడాది సోషల్ మీడియాలో ప్రకటించింది. అయితే ఈ ప్రకటన వచ్చిన అనంతరం కొత్తగా ఎటువంటి అప్‌డేట్‌ను ఇవ్వలేదు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. రవికిరణ్ కోలా దర్శకత్వంలో వచ్చే ఈ ప్రాజెక్ట్‌లో రౌడీ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించబోతున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను మే 09న ప్రకటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ సంబంధించి మరిన్ని అప్‌డేట్‌ల కోసం చూస్తూనే ఉండండి అంటూ శ్రీ వెంకటేశ్వర బ్యానర్ సోషల్ మీడియాలో రాసుకోచ్చింది.

## ఐపిఎల్‌తో ఎంజాయ్ చేస్తున్న షారూఖ్

హైదరాబాద్,మే4(అక్షరం న్యూస్)



గతేడాది వరుస విజయాలతో దూసుకెళ్లిన బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లను ఎంజాయ్ చేస్తున్నారు. తన సొంత జట్టైన కోల్‌కతా నైట్ రైడర్స్ కు మద్దతుగా తీరిక లేకుండా గడుపుతున్నారు. ఈ క్రమంలో తన తదుపరి ప్రాజెక్ట్‌ను ఇప్పటి వరకూ ప్రారంభించలేదు. మరోవైపు అభిమానులు మాత్రం షారుక్ తదుపరి ప్రాజెక్ట్ పై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సినిమాలనుంచి కాస్త విరామం తీసుకుంటున్నట్లు షారుక్ తెలిపారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని బాద్ షా వెల్లడించారు. 'మూడు సినిమాలతో గతేడాది మొత్తం బిజీగా గడిపాను. శరీరాన్ని చాలా కష్టపెట్టా. అందుకే ఇప్పుడు కొంచెం విశ్రాంతి తీసుకోవాలని నిర్ణించుకున్నా. అంతేకాకుండా ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఆడే ప్రతి మ్యాచ్‌కు హాజరవుతానని జట్టుకు మాటిచ్చాను. అందుకే నా తర్వాతి సినిమా షూటింగ్ జూన్, ఆగస్టులో సెట్స్‌పైకి వెళ్లేలా ఎ÷–లాన్ చేసుకున్నా. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటూ ఐపీఎల్ మ్యాచ్‌లను ఎంజాయ్ చేస్తున్నాను. ఇప్పుడు నేను ఇక్కడ ఉండటం చాలా ముఖ్యం. అన్ని మ్యాచ్‌లకూ హాజరయ్యేందుకు ప్రయత్నిస్తున్నాను' అని షారుక్ చెప్పుకొచ్చాడు. షారుక్‌కు గత ఏడాది బాగా కలిసొచ్చింది. పఠాన్, జవాన్, డంకీ చిత్రాలతో హ్యాట్రిక్ హిట్ కొట్టారు. ఓ అగ్ర హీరో కేవలం ఏడాది వ్యవధిలో మూడు భారీ విజయాలను సొంతం చేసుకోవడం అరుదైన విషమయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆయన గతేడాది విజయాన్ని ఆస్వాదిస్తూ.. ఐపీఎల్ మ్యాచ్‌లను ఎంజాయ్ చేస్తున్నారు. తదుపరి సినిమాల గురించి మాత్ర ఇప్పటివరకు ఎలాంటి వివరాలు అందించలేదు. దాంతో అభిమానులు కాస్త అసహనంగా ఉన్నారు.

## మహేశ్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా

# దేవకీ నందన వాసుదేవ టైటిల్ ఖరారు



హైదరాబాద్,మే4(అక్షరం న్యూస్)


టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరో సినిమా తర్వాత రెండో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దేవకీ నందన వాసుదేవ అనే టైటిల్‌తో ఈ సినిమా రానుండగా.. జాంబిరెడ్డి ఫేం ప్రశాంత్ వర్మఈ చిత్రానికి కథనందిస్తున్నాడు. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాలదర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు, టీజర్‌ను విడుదల చేయగా మంచి స్పందన లభించింది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.నేడు అశోక్‌గల్లా పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే అనే రోమాంటిక్ మెలోడిని చిత్రయూనిట్ విడుదల చేసింది. 'ఏమయ్యిందే గుండెకు.. ఏనాడు లేదే ఇంత ఉలుకు.. నీ వల్లే కాదని అనకు.. ఏమయ్యిందో తెలిసే వరకు' అంటూ సాగిన ఈ ప్రేమ పాట సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ పాటకు సురేష్ గంగుల లిరిక్స్ అందించాడు. ఈశ్వర్ దత్ పాడాడు. ఇక త్వరలోనే షూటింగ్ పూర్తి చేసి రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నారు.ఈ మూవీని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సారి ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలని చూస్తున్నాడు అర్జున్ జంధ్యాల.




# ముగింపు దశకు డబుల్ ఇస్మార్ట్ షూటింగ్

హైదరాబాద్,మే4(అక్షరం న్యూస్)

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో 'డబుల్ ఇస్మార్ట్'ఒకటి. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని , డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో ఈ సినిమా వస్తుండగా.. ఈ ఇద్దరి కలయిలకలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజా షెడ్యూల్ ముంబైలో స్టార్ట్ అయినట్లు చిత్రయూనిట్ రాసుకోచ్చింది. పూరీ ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్ ప్లాన్ చేశాడని.. ఈ సీన్ కోసం ఏకంగా రూ.7 కోట్లు పెడుతున్నాడని టాక్. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మణిశర్మ సీక్వెల్‌కు అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.






## ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత



**కరీంనగర్/సైదాపూర్,మే04(అక్షరం న్యూస్):** మండలంలోని పురుషుల పొదుపు సమితి పరిధిలో ని రాయికల్ పురుషుల పొదుపు సంఘంలో సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్,రాయికల్ సంఘము అధ్యక్షులు ఈదులకంటి మాధవ రెడ్డి ల ఆధ్వర్యంలో సంఘ సభ్యులు పోతు గంటి రామ్ కృష్ణారెడ్డి మరణించగా వారి నామిని భార్య సుజాతకు సామూహిక నిధి 1 ద్వారా 30 వేలు,సామూహిక నిధి 2ద్వారా 30 వేలు,అబయ నిధి ద్వారా 10వేలు,నియమిత పొదుపులు రూపాయలు14250,బోనస్ 12204 మొత్తం రూపాయలు 96454రూపాయలు ఇన్సూరెన్స్ డబ్బులు అందజేశారు.మరో సభ్యులు దాసరి మలయ్య మరణించగా, నామిని రాజమ్మ కు సామూహిక నిధి 1,2ద్వారా 60వేలు,బోనస్ ద్వారా 10 వేలు,నియమిత పొదుపు ల ద్వారా 14200,బోనస్ ద్వారా 12231రూపాయలు మొత్తం రూపాయలు 96431రూపాయలు నామిని భార్య రాజమ్మ అందించారు.ఈ కార్యక్రమం లో సంఘం ఉపాధ్యక్షులు రావుల తిరుపతి రెడ్డి,పాలక వర్గసభ్యులు కొలకాని రవీందర్,ఎగ్గిడీవెంకట్ రెడ్డి,గాజుల లింగా రెడ్డి,జంపాల కుమారస్వామి,కోలకానీ తిరుపతి,పోతుగంటి పోసిరెడ్డి,బొల్లి లక్ష్మణ్,లక్కీరెడ్డిరాజిరెడ్డి,ఐలేని రాంరెడ్డి,రావుల శ్రీనివాస్ రెడ్డి,సమితి గణకులు అనగోని వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి

**- ఇండియా కూటమిని గెలిపించండి**

**- CPI (M-L) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్**




**వికారాబాద్, మే 04, అక్షరం న్యూస్ :** CPI (M-L) న్యూడెమోక్రసీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా CPI (M-L) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్ మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. బిజెపి గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జిఎస్టి పేరుతో పన్నుల రూపం లో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ , బడా పెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని, ప్రభుత్వ సెక్టార్ కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని , ప్రైవేటీకరణ లో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని అన్నారు, పార్లమెంట్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వంకు ఉందని , మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, స్వాతంత్ర సమరయోధులకు, ఇతర వ్యక్తులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగము, అధిక ధరలు పెరిగిపోయాయని ,రైతు,కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి సంక్షోభంలో కి నెట్టివేశారని కావున పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు శ్రీనివాస్, రాములు, శ్రీకాంత్, గోపాల్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రామగుండం నియోజకవర్గ చైర్మన్‌గా కొప్పుల శంకర్



**జ్యోతి నగర్ మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఈనెల 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం ఎన్నికల కమిటీ చైర్మన్గా కొప్పుల శంకర్ను నియమిస్తూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం టికెట్ ఆశించిన కొప్పుల శంకర్ కు ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించారు ఈ కమిటీలో సభ్యులుగా ఎండి అసిఫ్ పాషా పెండ్యాల మహేష్ మచ్చ రమేష్ కె సురేష్ జి సుధాకర్ ఎన్ వెంకటేష్ తిప్పర్తి ప్రసాద్ ను నియమించారు. ఈ కమిటీ రాముడు నియోజకవర్గం బూత్ లెవెల్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికలకు సన్నాహాలు చేస్తారు.

## బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి ప్రచారం



**కరీంనగర్/సైదాపూర్,మే04(అక్షరం న్యూస్):**బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అత్యధిక మెజారిటీ గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు గొడిశాల,తదితర గ్రామాల్లో విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు.వారు మాట్లాడుతూ.. ఎంపీ గా ఉన్నపుడు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా ఉపాధ్యక్షులు గా ఉండి కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చేసిన ఘనత మన వినోద్ కుమార్ ది అని,ఈ నెల 13 న జరిగే పార్లమెంట్ ఎలక్షన్ లో కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని, ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి కుమార్ స్వామి సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు, జనార్ధన్,మీడిదొడ్డి నారాయణ, మూల రాములు,మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకే ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.**







**శేరిలింగంపల్లి మే4 అక్షరం ప్రతినిధి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. తెలంగాణ రాష్ట్రం సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కరును ఎన్నికల్లో రెండుసార్లు ఓడించిన కాంగ్రెస్ పార్టీ

**-రిజర్వేషన్లపై మతిభ్రమించి మాట్లాడుతున్న సీఎం రేవంత్**

**-ఆరు గ్యారెంటీలు అమలుచేసి ఓట్లు అడగాలి**

**-మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ఎక్కడ.**

**-6న జరిగే జేపీ నడ్డా బహిరంగ సభను తరలివచ్చి విజయవంతం చేయండి**

**-పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్.**



**పెద్దపల్లి టౌన్ మే04 అక్షరం న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కరుకు వెన్నుపోటు పొడిచి ఎన్నికల్లో రెండుసార్లు ఓడించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ దుయ్యబట్టారు 6న భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పెద్దపల్లిలో పాల్గొనే బహిరంగ సభాస్థలి ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు అంబేద్కర్ ఆలోచన విధానాలను తూట్లు పొడిచిన కాంగ్రెస్ బిజెపి పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు పరిచడంలో ఘోరంగా విఫలం అయ్యిందని దీంతో రిజర్వేషన్ల పేరుతో ప్రజలను, ముఖ్యంగా దళితులను తప్పుదోవ పట్టిస్తున్నదని వ్యాఖ్యానించారు మహిళలకు ఇస్తానన్న రూ.2,500 భృతి ఎక్కడని రైతుల రుణమాఫీ ఎప్పుడని తులం బంగారం ఎప్పుడిస్తావని ఉద్యోగ కల్పన మరిచిపోయావా అని ఆయన ప్రశ్నించారు నిరాధారమైన ఆరోపణలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు ఎన్నికలు ముగిసిన తర్వాతైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనీయబోమని హెచ్చరించారు ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కమలంపువ్వు జెండా ఎగురేస్తాం అని తెలిపారు ప్రజలంతా ఇప్పటికే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయడానికి సిద్దంగా ఉన్నారని పెద్దపల్లి నియోజకవర్గంలో 2లక్షల 50వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసిన శ్రీనివాస్ 4వందల స్థానాలతో మరోసారి నరేంద్రుడు ప్రధాని కాబోతున్నాడన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు ఉదయం 11లకు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే జెపి నడ్డా బహిరంగ సభను విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పెద్దపల్లి మునిసిపల్ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ శిలారపు పర్వతాలు తంగెడ రాజేశ్వరరావు రాజం మహంత క్రిష్ణ దాడి సంతోష్ ఎర్రోళ్ళ శ్రీకాంత్ ఉప్పు కిరణ్ ఉయ్యంకర్ సాయి ఠాకూర్ సతీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు గోప్యత పాటించేలా పటిష్ట చర్యలు

**- ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను పరిశీలించిన సహాయ రిటర్నింగ్ అధికారి**

**- పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పెద్దపల్లి పట్టణంలోపోలింగ్ కేంద్రం 54, ఇతర ప్రాంతాల్లో ఇంటి నుంచి ఓటువేసే ప్రక్రియను పరిశీలించిన సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -04 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోనీ పెద్దపల్లి పట్టణంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 54, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను లిసహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్యలి శనివారం పరిశీలించారు.

పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ.. దివ్యాంగులకు, 85 ఏళ్ళు పైబడిన వృద్దులకు భారత ఎన్నికల కమీషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న వారి కోసం ప్రత్యేకంగా 12 ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కును సేకరిస్తున్నామని అన్నారు.

హెూం ఓటింగ్ పోలింగ్ కార్యక్రమం చేపట్టి, 12 బృందాలకు సంబంధించిన సెక్టార్ అధికారులను వాట్స్ అప్ గ్రూప్ గా ఏర్పాటు చేసి నిరంతరం సమాచారం తెలుసుకుంటూ, సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు.

ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటి చేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్ లు సైతం బృందాలతో ఓటరు ఇంటి వద్దకు వెళ్ళవచ్చని అన్నారు.

ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం ప్రక్రియను పరిశీలించిన సహాయ రిటర్నింగ్ అధికారి, ఓటు ఎవరికి వేస్తున్నామనే విషయం ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని, పోలింగ్ నిర్వహణకు వచ్చిన అధికారులకు, మన కుటుంబ సభ్యులకు కూడా చెప్పాల్సిన అవసరం లేదని, మనకు నచ్చిన వారికి మనం ఓటు వేసుకోవచ్చని, ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటరుకు సూచించారు.

పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారి, వీడియో మెన్ లతో బృందంగా వెళ్ళి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఓటుపై అవగాహన

**- మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలి.**

**- జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అరుణ.**



**పెద్దపల్లి/ కమాన్పూర్/ మే4/ అక్షరం న్యూస్:** మండలంలోని సిద్దిపల్లే, బుర్రకాయపల్లే, శాలపల్లే, పెంచికలపేట్, నాగారం గ్రామల్లో శనివారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళల హక్కులు, చట్టాలపై అక్కడ ఉన్న మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య మాట్లాడుతూ మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు. బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం వివరిస్తూ బాల్యవివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, పిసిపిఎన్ డిటి మరియు గృహ హింస చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపుల చట్టం, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు మరియు మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కూలీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించడంతో పాటుగా వారికి ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి వికాస్ కుమార్, సీనియర్ మేట్ హరీష్ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ...

**- డిసిసిబి డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం/తల్లాడ మే 4 (అక్షరంన్యూస్):** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అభివృద్ధి సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని, ప్రచారంలో ఇచ్చిన హామీలను, పథకాలను అమలు చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని ,మాటతప్పని కాంగ్రెస్ పార్టీకి, సంపూర్ణ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచార నిర్వహణలో భాగంగా ఏన్కూర్ లో జరిగిన కురుమ యాదవ ముఖ్యుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అభివృద్ధితో సంతోషంగా ఉన్నారంటే, భూములకు రేట్లు పెరిగి అభివృద్ధి జరిగిందంటే, ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం అభివృద్ధి చెందిందంటే, గత పది సంవత్సరాల క్రితం కులవృత్తులు ఎంతో గొప్పగా అభివృద్ధి జరిగాయంటే ముఖ్యంగా బీసీ వర్గాలలోని ప్రధానమైన కురుమ యాదవులకు సంక్షేమం అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యపడిందని తెలిపారు. కురుమ యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ప్రోత్సహించడానికి సంఘాలుగా గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎన్సీడీసీ లాంటి నిధులు మంజూరు చేసి, ఉచితంగా గొర్రెలకు బీమా చేయడం జరిగిందని, అంతేకాకుండా ఆనాడు కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరికి లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా పథకం ఈనాటికీ అదే అమలవుతోంది.

ఎక్స్ గ్రేషియా ఆరు లక్షల రూపాయల వరకు పెంచుతామని మాట ఇచ్చిన బి ఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, గొర్రెలు ఇస్తామని రెండు సంవత్సరాలపాటు డీడీలు కట్టించుకుని తర్వాత చేతులెత్తేసిందని, దళితులను దళిత బంధు పేరిట మోసం చేయడం జరిగిందని, బిఆర్ఎస్ పాలనలో నాయకుల అధికారుల పెత్తనమే జరిగిందని, కానీ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన ఎన్సీడీసీ పథకం ద్వారా కురుమ యాదవులు సొంతంగా ఎవరి ప్రమేయం లేకుండా వారే ఇష్టమైన చోట గొర్రెలు కొనుక్కోవడం జరిగిందని, తెలిపారు. నిష్పక్షపాత పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించి రఘురాం రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వరద బోయిన నరసింహారావు కాలసాని నరసింహారావు పల్లె బోయిన నాగేశ్వరరావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు అల్లాడినరసింహారావు,రేళ్ళ శ్రీను, వరదబోయిన బాబురావు, బడేటి వెంకయ్య, బడేటి ఉప్పలయ్య, మొగిలి కోటేషు, మొగిలి ఉప్పలయ్య మొగిలి లింగయ్య, ఇమ్మడి సతీష్, వాకధాని లాలయ్య గోళ్ళ నరేష్, మర్రి ఐతం రాజు మర్రి మహేష్, రాచబంటి పురుషోత్తం రేళ్ళ నరసింహారావు, తిరుమల రావు, సత్తి వెంకటేశ్వర్లు, గొల్ల చిన్న స్వామి గోసు వీరభద్రం,వరదబోయిన రమేష్, నాగనబోయిన నరసింహారావు, చీటి ముత్తయ్య, చిర్రా కృష్ణయ్య దొంతబోయిన నాగేశ్వరరావు, ఇమ్మడి వీరభద్రం నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**శేరిలింగంపల్లి మే4 అక్షరం ప్రతినిధి:** కొండాపూర్ డివిజన్ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏం.ఏ సర్తాజ్ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ముంబైలో 8 లక్షల లంచం కేసులో ఎన్‌టీపీసీ కమ్యూనికేషన్స్ మేనేజర్ అరెస్ట్

**జ్యోతి నగర్ మే 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ముఖ్యమైన పరిణామంలో, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి) కార్పొరేట్ కమ్యూనికేషన్స్ సీనియర్ మేనేజర్ విజయ్ కుమార్‌ను లంచం తీసుకున్న ఆరోపణలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) పట్టుకుంది. ముంబైలో 8 లక్షల రూపాయల అక్రమ చెల్లింపును స్వీకరిస్తున్న కుమార్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన తర్వాత శుక్రవారం అరెస్టు చేశారు. సుమారు రూ. 40 లక్షల బిల్లుల క్లియరెన్స్‌ను సులభతరం చేయడానికి కుమార్ లంచం డిమాండ్ చేశాడని ఆరోపిస్తూ, అడ్వర్టైజింగ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఆపరేషన్ జరిగింది. ఈ కేసు నేపథ్యంలో జనవరి మరియు ఫిబ్రవరిలో ఎన్టీపీసీ తరపున అండమాన్ మరియు నికోబార్ దీవులు మరియు పుదుచ్చేరిలో అడ్వర్టైజింగ్ కంపెనీ బూత్‌లను ఏర్పాటు చేసింది. రూ.40 లక్షలతో పూర్తయిన పనులకు సంబంధించిన ఇన్‌వాయిస్‌ను సమర్పించినప్పటికీ, రెండు ప్రాంతాల్లోని స్థానిక అధికారుల నుంచి అవసరమైన వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉండటంతో బిల్లు క్లియరెన్స్‌కు ఆటంకం ఏర్పడింది. బిల్లు ప్రాసెసింగ్ సజావుగా జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో కుమార్ మొదట రూ. 6 లక్షలుగా లంచం అడిగాడనే ఆరోపణలతో పరిస్థితి తీవ్రమైంది. చర్చల తర్వాత రూ. 8 లక్షల వద్ద స్థిరపడకముందే డిమాండ్ మొత్తం రూ.9.45 లక్షలకు పెరిగింది. లంచం ఆరోపణలపై సీనియర్ ఎన్టీపీసీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ అరెస్ట్ ఫిర్యాదుపై చర్య తీసుకున్న సీబీఐ ముంబైలో స్టింగ్ ఆపరేషన్ నిర్వహించింది, ఫలితంగా లంచం తీసుకుంటుండగా కుమార్ పట్టుబడ్డాడు. అతని అరెస్టు తరువాత, అధికారులు మరిన్ని ఆధారాలను సేకరించడానికి నోయిడాలోని అతని నివాసంలో సోదాలు నిర్వహించారు. ఈ సంఘటన ఎన్టీపీసీ యొక్క కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్‌పై నీలినీడలు కమ్మేసింది, కార్పొరేట్ మరియు ప్రభుత్వ బిల్లు ప్రాసెసింగ్ సిస్టమ్‌లలోని దుర్బలత్వాలను హైలైట్ చేసింది. ఈ కేసు ఇప్పుడు తదుపరి విచారణ కోసం న్యాయ వ్యవస్థకు తరలించబడింది, కుమార్ అవినీతి మరియు వ్యక్తిగత లాభం కోసం అధికారిక పదవిని దుర్వినియోగం చేయడం వంటి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ కార్యకలాపాలు రెండింటిలోనూ అవినీతిని అరికట్టడానికి భారత చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు చేస్తున్న ప్రయత్నాలను ఈ అరెస్ట్ నొక్కి చెబుతుంది.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జ్యోతి నగర్ మే 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** దుర్గ నగర్ లోఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీపీసీ అధ్యక్షులు అసిఫ్ పాషా యూత్ కాంగ్రెస్ ఎన్టీపీసీ అధ్యక్షులు ముచ్చకుర్తి రమేష్ ఆధ్వర్యంలో శనివారం అవినాష్, సతీష్, శేషి, సురేష్, అజయ్,50తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారడిలలో 5 పథకాలు అమలు చేయడం జరిగింది, పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికలు మే 13న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాక వెంకట స్వామి వారి మనుమడు గడ్డం వంశీకృష్ణని ప్రతి కార్యకర్త పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించగలరు, పార్లమెంట్ ఎన్నికల తర్వాత మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## రఘునాథ పల్లిలో కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప స్వామికిబోనాలు తరలివచ్చిన భక్తులు



**జనగామ జిల్లా/ రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్) మే 4:** మండల కేంద్రంలో అత్యంత వైభవంగా ఘనంగా బొడ్రాయి శ్రీ దుర్గమ్మపండుగ కార్యక్రమాలు జరిగాయి,కన్నుల పండువగా చూడ ముచ్చటగా జరిగిన ఈ కార్యక్రమంలోపురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ కామరతి బీరప్ప స్వామి వారికి బోనాలు సమర్పి%శీ%చా రు మండల కేంద్రం లోని కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాలలో స్థానిక కురుమలు కాకుండా వారి బంధువులు, మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని బొడ్రాయి పండుగ, శ్రీ దుర్గమ్మ పండుగ, అలాగే బోనాలు కార్యక్రమాలలో పాల్గొని పునితులైనారు.
రాష్ట్ర కురుమ యువత కమిటీ కార్యవర్గ సభ్యులు ద్యావర రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉగ్గ డోలువాయిద్యాలతో మహిళలు బోనాలు ఏర్పాటు చేసుకుని తలపై పెట్టుకొని శ్రీ బీరప్ప స్వామి ఆలయానికి చేరుకుని స్వామి వారికి బోనాలు సమర్పించారు

## కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించండి

**- మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**



**శేరిలింగంపల్లి మే4 అక్షరం ప్రతినిధి :** గచ్చిబౌలి డివిజన్ టిఎన్జిఓస్ కాలనీ లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారాన్ని పాదయాత్రగా నిర్వహించడం జరిగింది. ఎవరూ అధైర్యపడవద్దని మీ సమస్యలు, మీ కష్టాలు, మీ బాధలు అన్నీ తీరేలా కొండంత ధైర్యాన్ని ఇచ్చే నేత కాసాని జ్ఞానేశ్వర్ అనీ తెలిపారు. దీంతో అక్కడ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి మన అందరి బంధువు కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించాలి అనీ ఓటర్ల ను అభ్యర్థించారు.

## ర్యాలీ రోడ్ షో ని విజయవంతం చేయండి..

**బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు**



**ఖమ్మం/ తల్లాడ మే 4 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయాన్ని కాంక్షిస్తూ నేడు సాయంత్రం నాలుగు గంటలకు తల్లాడలో భారీ ర్యాలీ ఈ రోడ్డు షో కార్యక్రమంలో పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొనే రోడ్ షో కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పంపిన సైనికుడు తాండ్ర వినోద రావు రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మంత్రిపై బిజెపి నాయకుల ఆరోపణలు అవాస్తవం..

**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల 2 లక్షల మెజారిటీతో గెలవడం ఖాయంకాంగ్రెస్ సీనియర్ నాయకులు నున్సావత్ భాస్కర్ నాయక్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 04 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకురాలు రాణి రుద్రమ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ నాయక్ డిమాండ్ చేసారు.శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి, గట్ల నర్సింగాపూర్, బొల్లోనిపల్లి, ముస్తఫాపూర్, గొల్లపల్లి, ముత్తారం తదితర గ్రామాల్లో కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిక ప్యాకెట్లు అందజేసారు. అనంతరం ములుకనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాణి రుద్రమ కూడా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఆమె పట్ల తమ గౌరవం ఉందని, కాగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంత్రిపై ఆమె చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు.మంత్రి కాకముందు సాధారణ వ్యక్తి అని పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడుతున్న రాణి రుద్రమ, ఆయన తెలంగాణ ఉద్యమ కాలంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నాడని తెలంగాణ ఉద్యమంలో ఉన్నారని మరిచిపోవద్దన్నారు. టికెట్ అమ్ముకున్నాడని ఆరోపించడం మంచిది కాదని, టికెట్ ఎవరికీ ఇయ్యాలన్నది ఏఐసీసీ పరిధిలోని అంశమని హైకమాండ్ నిర్ణయిస్తుందని టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని ఏడు నియోజకవర్గాల్లో తిరిగి గెలిపించాల్సిన బాధ్యత మంత్రిగా ఆయనపై ఉందని అన్నారు.కాలు కాలిన పిల్లిలాగా తిరుగుతున్నాడని అనడం మంచి పద్ధతి కాదని, మొన్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన రాణి రుద్రమకు డిపాజిట్ కూడా రాలేదని అలాంటి మీరు మంత్రిని విమర్శించే స్థాయి లేదని అన్నారు. పొన్నం ప్రభాకర్ బీసీ బిడ్డ అని తనను ఈ రకంగా వ్యాఖ్యానించడం మంచిది కాదని మంత్రిపై చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.గత ఐదు సంవత్సరాల్లో కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలని, తాము అభివృద్ధి పై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.గత ఎన్నికల్లో తన భార్య పుస్తెలతాడు అమ్మి నామినేషన్ వేసానని చెప్పిన వ్యక్తి నేడు వందల, వేల కోట్లు ఎక్కడి నుండి సంపాదించాడని ప్రశ్నించారు. గ్రానైట్ ఫ్యాక్టరీ దగ్గర వందల కోట్లు వసూలు చేసింది తాను కాదా అని ఈ సందర్భంగా విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు గ్రానైట్ ఫ్యాక్టరీలు లేవని, గ్రానైట్ ఫ్యాక్టరీలతో తనకి ఏ రకమైన సంబంధాలు లేవని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి ఎంపీగా ఉన్నారు, చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలి గాని దేవుడు పేరుతో ఓట్లు అడగడం ఏంటన్నారు. సాధారణ ప్రజలకు బడి, హాస్పిటల్స్ కావాలని, దేవుడంటే అందరికీ భక్తే అని మేము కూడా హిందువులమేనని దేవున్ని పూజిస్తామని అన్నారు. గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో గత కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి కనబడుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగా ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. ఏ ఊర్లోకి వెళ్లిన నాటి ఇందిరమ్మ ఇల్లే దర్శనమిస్తున్నాయని, కెసిఆర్ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కనబడడం లేదన్నారు.అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి జరుగుతుందని, కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు రెండు లక్షల మెజారిటీతో గెలువబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ముల్కనూరులో సాయంత్రం స్థానికంగా జరిగే సంతలో ప్రచార కార్యక్రమం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, నాయకులు గజ్జెల రమేష్, అంబాల రాజ్ కుమార్, నాగరాజు, పూర్ణచందర్, జక్కుల అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర అనారోగ్యంతో నిరుపేద వివాహిత మృతి

**- పెళ్లయిన మూడేళ్లకే కబలించిన క్యాన్సర్..**
**- చివరిదాకా కాపాడేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్...**
**- అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన మనాలి ఠాకూర్**



**జ్యోతి నగర్ మే 4 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పిలిచిన పలకని భగవంతుడు ఉంటాడేమో కానీ.... ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు.... పిలవకపోయినా ఆ ప్రాణాలు కాపాడడానికి తన సర్వశక్తులు ధారపోస్తాడు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ అని అంటుంటారు. అవును ఇది అక్షరాల సత్యమే. ఇప్పటివరకు ఎంతోమంది ప్రాణాంతక వ్యాధులతో బాధపడే వారికి హైదరాబాద్ లోని కార్పొరేట్ దవాఖానలో తన సొంత ఖర్చులతో మెరుగైన వైద్యం అందించి క్షేమంగా ఇంటికి పంపించిన ఆయన... క్యాన్సర్ తో బాధపడుతున్న ఓ నిరుపేద మహిళ ప్రాణాలను కూడా ఎలాగైనా కాపాడేందుకు ఎంతగానో చేయూత అందించిన... విధిరాత ముందు పరిస్థితి చేయి దాటిపోయింది. దురదృష్టవశాత్తు పరిస్థితి విషమించి ఆ మహిళ ఆస్పత్రిలోనే ప్రాణాలు విడిచింది... ఆమె మృతదేహంను ఇంటికి తీసుకురాగా కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ అప్పటికప్పుడు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గోదావరిఖని నగరంలోని విద్యానగర్ కు చెందిన సలి కంటి రమ్య (24) కు మూడేళ్ల క్రితమే వివాహం అయ్యింది. ఒక్కోసారి విధిరాత ఎంత భయంకరంగా ఉంటుందో రమ్య విషయంలో అదే జరిగింది. చిన్న వయసులోనే క్యాన్సర్ బారిన పడింది. అసలే నిరుపేద కుటుంబం... ఉన్నత వైద్యం అందించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని.. ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రమ్యను హైదరాబాదులోని కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించి తన సొంత ఖర్చులతో వైద్యం అందించారు. కానీ రమ్య పరిస్థితి విషమించి ప్రాణాలు విడిచింది. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహంను విద్యానగర్ లోని తమ ఇంటికి తీసుకువచ్చారు. అంత్యక్రియల కోసం ఇబ్బంది పడుతున్నారని తెలిసి డిఎంకె టి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ మనాలి ఠాకూర్ వెంటనే రూ.5వేలు పంపించగా, ఆ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ కుటుంబ సభ్యులకు అందజేసి దగ్గరుండి అంత్యక్రియలు పూర్తి చేయించారు. కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ దంపతులు తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

**- ఎమ్మెల్యే శ్రీ. రాజ్ ఠాకూర్**

**జ్యోతి నగర్ మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పాలకుర్తి మండలం -ఎల్కలపల్లి,, రామారావు పల్లి గ్రామాలల్లో శనివారం ఉదయం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి మద్దతుగా వారి గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను గ్రామాల ప్రజలను కలుస్తూ మే 13 వ తేదిన కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేయాలని రామగుండం శాసనసభ్యులు . రాజ్ ఠాకూర్ కోరారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాలకుర్తి లిఫ్ట్ ఈరిగేషన్ పత్తిపాక రేజార్వె కుక్కలాగూడూర్ బండలవాగు కోసం 350కోట్లతో అభివృద్ధి చేస్తాం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని అదేకాకుండా ఇప్పుడు ఎ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు..

- ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం
- వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం
- స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం
- తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం
- ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ
- ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం



- రోజువారి కూలీ 400కు పెంచుతాం
- మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల నాయకులు ఉపాధి హామీ కూలీలు, రైతులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# కొండాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్





**శేరిలింగంపల్లి మే4 అక్షరం ప్రతినిధి:** కొండాపూర్ డివిజన్ లో కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డా. రంజిత్ రెడ్డి కి మద్దత్తుగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాకులో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇంటి ఇంటికి తిరుగుతూ, నేరుగా ఓటర్లను కలిసి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డా. రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకం కూడా పేద ప్రజలకు అందుతుందని అన్నారు. మన ప్రియతమా నాయకులు, మన ఎంపీ అభ్యర్థి డా. రంజిత్ రెడ్డి ని గెలిపించి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరించి, యోగక్షేమాలు తెలుసుకొనే మంచి మనసున్న నాయకులు మన రంజిత్ రెడ్డి అన్న అని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో అఖండ మెజారిటీతో రంజిత్ రెడ్డి అన్నని గెలిపించుకుందామని అన్నారు. ఈ సందర్భంగా డా. మల్లేష్ యాదవ్, కేశం కుమార్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, వల్లెపు శ్రీను, గొలుసుల నరసింహ, స్వామి సాగర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అవ్వటం జరిగింది.



కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసీసీ స్పోక్ పర్సన్ వేణు గోపాల్ రెడ్డి, టీ. కృష్ణ, ఆదిల్ పటేల్, మాకబుల్ చిచ్చా, జంగం గౌడ్, సాజీద్, నీలం లక్ష్మి నారాయణ, వెంకట్ రెడ్డి, డా. మల్లేష్ యాదవ్, రంగారెడ్డి, ఇంద్ర, ఆకాష్, చంద్రమౌళి, వెంకటేష్ పటేల్, మొహ్మద్ మతిన్, ఫయాజ్, యూసఫ్ బేగ్, సాజీద్, బురాన్, శైలేష్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, స్వామి సాగర్, కేశం కుమార్ ముదిరాజ్, మొహ్మద్ ఖాసీం, డా రమేష్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్, షేక్ జహంగీర్, సయ్యద్ ఉస్మాన్, సాబేరా బీ, సాదిక్, సంజు, సలీం, రెహమాన్, గొలుసుల నరసింహ, వల్లెపు శ్రీనివాస్, జహంగీర్, ఘోస్ పటేల్, దేవేందర్, నవీన్, జగన్, సత్తయ్య, హరీష్, సంతోష్, నాగరాజు, తిరుపతి, వి. శ్రీను, శైలజ, ప్రసాద్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాస్టర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి మే4 అక్షరం ప్రతినిధి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అద్వర్యంలో వారి కార్యలయంలో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాస్టర్ల తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి పూర్తి స్థాయి మద్దతు తెలియచేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. క్రైస్తవ సమాజం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారు అని, క్రైస్తవుల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడినారు అని, క్రిస్మస్ వేడుకలలో భాగంగా బట్టల పంపిణీ చేపట్టడం, అన్ని మతాల వారిని ఆదరిస్తూ అందరి అభిమానాలను చూరగొంటు రాష్ట్రంలోని అన్ని మతస్థుల సంక్షేమం కోసం కృషి చేసింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని, పేద ప్రజలకు ఒక తండ్రిగా, ఒక పెద్ద అన్నగా కేసీఆర్ అండగా నిలిచేవారు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# మూతపడే సింగరేణిను బిఐఎఫ్ఆర్ నుండి కాపాడిన ఘనత కాంగ్రెస్ పార్టీది

టిఆర్ఎస్ బిజెపి తో కలిసి సింగరేణి ను ప్రవేటు పరం చేయాలని చూసింది

- ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్.

జ్యోతి నగర్ మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నిన్న సాయంత్రం గోదావరిఖని ఎన్నికల ప్రచారానికి వచ్చిన మాజీ ముఖ్య మంత్రి సింగరేణి కార్మికుల మీద కపట ప్రేమ చూపించి కాంగ్రెస్ పార్టీ మీద అసత్య ఆరోపణలు చేశారని కార్మికులు వారి మాటలను నమ్మరని ఎలాగైతే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ను కోల్ బెల్ట్ వ్యాప్తంగా చిత్తుగా ఓడగొట్టరో అలాగే పార్లిమెంట్ ఎన్నికల్లో ఓడగొడతరాని ఐఐటీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు.

గత కెసిఆర్ ప్రభుత్వము సింగరేణి సొమ్ము 30 వేల కోట్లు వాడుకొని ఒక్క నూతన బొగ్గు బావి తేలేదని

మొన్నటి వరకు బీజేపీ తో అంటగాగి బిజెపి ప్రభుత్వానికి అన్ని విషయాల్లో సహకరించి , ( నొట్ల రద్దుకు, జిఎస్టి బిల్లుకు , రైతు చట్టాలకు కూడా మద్దతు ఇచ్చి, ) 2015 లో టిఆర్ఎస్ ఎంపీలు



పార్లిమెంట్ లో ఎం ఎం డి ఆర్ ఆక్ట్ కు సింగరేణి ప్రవేటు పరం కావటానికి కారకులయ్యారు అని విమర్శించారు

కెసిఆర్ హయంలోనే కోయాగుడెం ప్రవేటు వ్యక్తులకు ఇచ్చారని అన్నారు

కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా సింగరేణి అధికారులతో అనేక సార్లు సమీక్షలు నిర్వహించారని , కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే తాడిచెర్ల -2 కోసం కేంద్ర కోల్ సెక్రెటరీ ను కలిశారని , కార్మికుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భారత దేశంలో ఎక్కడ లేని విధంగా యాజమాన్యం మరియు బ్యాంకర్ల తో మాట్లాడి కోటి రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందని , పెండింగ్ లో ఉన్న 35-40 వయోపరిమితి పెంపు అమలు , సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభం వంటివి చేసిందని గుర్తు చేశారు. అలాగే నూతన బొగ్గు గనుల ఏర్పాటు , నూతన ఉద్యోగాల కల్పన కార్మికుల సొంతింటి కల నెరవేర్చడం , పెరిక్స్ మీద ఐటీ రద్దు వంటి వాటిపై కాంగ్రెస్ %ఽ% ఐఎన్టియుసి కట్టుబడి ఉందని జరగబోయే పార్లిమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు .

# స్కూల్ యూనిఫామ్‌లు సకాలంలో అందజేయాలి

**-విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో నిర్దేశించిన ప్రకారం యూనిఫాంలు ఉండాలి**

**-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/మే 4/అక్షరం న్యూస్:** విద్యార్థుల ఏకరూప దుస్తులు పంపిణీ పై శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు పనిలో నైపుణ్యం కలిగిన స్వయం సహాయక బృందాలను గుర్తించి వారు విద్యార్థుల కొలతలు తీసుకొని ప్రభుత్వం నిర్దేశించిన ఆకృతుల్లో యూనిఫాం తయారు చేసి జూన్ మొదటి వారం లోగా పాఠశాలలకు ఒదించాలన్నారు. ద్యార్థులను ఆకట్టుకునే రీతిలో నిర్దేశించిన ప్రకారం యూనిఫాం ఆకృతులను ఉండాలని, ఒకటో తరగతి నుంచి మూడో తరగతి చదువుతున్న బాలికలకు ఫ్రాక్‌తో కూడిన డ్రెస్, 4, 5వ తరగతి బాలికలకు స్కర్ట్, 6వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్ ఆకర్షణీయంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఒకటి నుంచి ఏడో తరగతి చదువుతున్న బాలురకు షర్ట్, నిక్కర్, 8 నుచి 12వ తరగతి బాలురకు షర్ట్, ప్యాంటుతో పాటు బూడిద రంగు చెక్స్ కలిగిన క్లాత్ నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం ద్వారా యూనిఫాం క్లాత్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. ఒక్కో జతకు కుట్టు కూలిగా రూ.50 చొప్పున రెండు జతలకు రూ.100 చెల్లించడానికి నిధులు కేటాయించామని తెలిపారు. ప్రతి మండలమునకు రెండు చొప్పున శాశ్వత కుట్టు మిషన్ కేంద్రాలను నెలకొల్పి 10 కుట్టు



మిషన్లను ఏర్పాటుచేసి నిరంతరం వాటిని నడిపించాలని, ప్రతి పాఠశాలకు కుట్టు మిషన్ కేంద్రాలను సంధానం చేసి ఏకరూప దుస్తులను కుట్టించి సరైన సమయంలో పాఠశాలకు అందించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డీఈఓ వెంకటేశ్వర చారి, డిపిఓ చంద్రమౌళి, మైనార్టీ సంక్షేమ శాఖఅధికారి సంజీవరావు, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ అనసూర్య, ఈడీ బీసీ కార్పొరేషన్ ఇందిరా, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, అధికారులుపాల్గొన్నారు.

# పనిచేసి నాయకుడిని గెలిపించుకుందాం


**నాప్సకబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు**

ఎండాకాలంలో ప్రయాణికుల అవస్థలు గంభీరావుపేట మండలం లింగాన్నపేట.ముచ్చర్ల గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కి మద్దతుగా టేస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు. కార్యకర్తలు నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి.ఓట్లను అభ్యర్థించి వారు మాట్లాడుతూ బోయిన్పల్లి వినోద్ కుమార్ విద్యావంతుడు,కరీంనగర్ ను అభివృద్ధి చేసిన ప్రదాత అని,మన సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని ప్రజల కోసం పనిచేసే నాయకుడు పదవి ఉన్నా లేకున్నా కేసీఆర్ వెంట 24 సంవత్సరాల నుంచి ఉండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి కరెంటు.నీళ్ల.సమస్యలు రాకుండా చూసుకున్న వ్యక్తి అని అన్నారు తెలంగాణకి నీళ్ళు రాకుండా చేసిన ఆంధ్ర నాయకులకు వత్తాసు పలికే రేవంత్ రెడ్డికి ఓటు ఎలా వేస్తారన్నారు.బిజెపి నాయకులు దేవుని పేరు చెప్పుకుంటూ కుల మతాల మధ్య వివాదాలు సృష్టిస్తున్నారనీ అన్నారు,యువతరం మతోన్మాదం కులాల వైపు కాకుండా అభివృద్ధి వైపు ఆలోచన చేయాలన్నారు తెలంగాణ అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి కష్టసుఖాలు ప్రజలను ముందుకు వచ్చే వ్యక్తి వినోద్ కుమార్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి.లక్ష్మణ్. దయాకర్ రావు. మల్లేశం.రవీందర్ రెడ్డి. అనిల్.టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# ఎండాకాలంలో ప్రయాణికుల అవస్థలు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 4 అక్షరం న్యూస్:** ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి బస్సుల కోసం గంటలకొద్దీ ఎర్రటి ఎండలో రోడ్డు పక్కన వేచి ఉండాల్సి వస్తుంది కొద్దిపాటి వర్షం కురిసిన తలదాచుకునేందుకు చోటులేక లగేజీలు, పిల్ల పాపలతో తడవాల్సి వస్తుంది బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.మండల కేంద్రంతో పాటు ప్రయాణికులకు ఆయా గ్రామాలలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు ప్రయాణికులు లేదా అని పలువురు విమర్శిస్తున్నారు. అదేవిధంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుండి ఏ సమయానికి బస్సు వస్తుందో రాదో సమయసారిని పట్టిక లేకుండా కూడా ప్రయాణికులు గత 15 సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు అని పలువురు అనుకుంటున్నారు. నాడు తాటి కమ్మల బస్టాండు ఉండేది అని కానీ నేడు వేప చెట్లు, కిరాణం షాపులు బస్టాండ్లుగా దిక్కు అవుతున్నాయని ఎన్ని సంవత్సరాలు గడిచిన కాల్వ శ్రీరాంపూర్ పరిస్థితి ఇంతేనా ఎలక్షన్లు వచ్చినప్పుడు ఓటర్లు ప్రయాణికులు కూలీ పనులు చేసుకునే వాళ్ళు ప్రతి ఒక్కరు గుర్తుకు వస్తారు కానీ సమస్యలు వచ్చినప్పుడు మాత్రం ఎవరు గుర్తుకురారు అని చేసేది ఏమీ లేక ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు



అనుకుంటున్నారు. నిత్యం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం గుండా వందలాది మంది ప్రయాణాలు చేస్తున్నామని మేము ఎవరికీ కనిపించడం లేదా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి కాల్వ శ్రీరాంపూర్

## వరంగల్ పార్లమెంటు ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించండి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు**



**జనగామ జిల్లా /రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్ ) మే 4:** వరంగల్ పార్లమెంటు ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఎం బలపరిచిన కడియం కావ్యను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో శనివారం సిపిఎం మండల కమిటీ సమావేశం ఇంజే వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రాపర్తి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుసరించిన విధానాలు దేశానికి తీరని నష్టం చేశాయని అన్నారు దేశంలో పేదరికం ఆకలి చావులు నిరుద్యోగం రైతాంగ ఆత్మహత్యలు పెరిగిపోయాయని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానీ ప్రైవేటు కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పారని విమర్శించారు దేశంలో ప్రజాస్వామ్యం రాష్ట్రాల హక్కులు హరించి వేయబడ్డాయి అన్నారు భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉందన్నారు దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వరంగల్ పార్లమెంటు పరిధిలో బిజెపిని ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించేందుకు సిపిఎం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు మైలారపు వెంకటేశ్వర్లు,కడారి ఆంజనేయులు, శాగ సాంబరాజు,బండ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మే 4:** వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకుడు పెరుమళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు పెరుమండ్ల వెంకటేశ్వర్లు హాజరై బూత్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోడెల యాదగిరి, వల్లపు తిరుమల ప్రసాదు,దేవర రాజు మల్కాపురం శ్రీకాంత్ ,బోళ్ల అఖిల్,పొన్నాల ఆంజనేయులు వివిధ గ్రామాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ లీడర్లు



**మెదక్ బ్యూరో, కౌడిపల్లి, మే 04(అక్షరం న్యూస్):** కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండవాలు వేసుకున్నారు. చేరిన వారిలో దొంతుల ఆంజనేయులు, దొంతుల కృష్ణా, రామకృష్ణ, హరికృష్ణ, సాయిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య, చిలుముల చిన్న చిన్నం రెడ్డి ఉన్నారు.

## శివరాం కుటుంబానికి సానుభూతి తెలిపిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /మే 4/అక్షరం న్యూస్ :(** మండల పరిధిలోని ఒడ్డు రామవరం గ్రామంలో వరి కళ్ళం దగ్గర కాపలా ఉన్న శివరాం పై శు క్రవారం పిడుగు పడటంతో శివరం అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గుగులోతు శ్రీను చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ మృతి చెందిన బోడ శివరాం కుటుంబానికి



ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మృతి చెందిన బోడ శివరాం కుటుంబాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు శనివారం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంఘటన ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిందని బాధిత కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు, ఎన్నికలను నియమావళిని అనుసరించి భాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటన లో తెలిపారు.

## హరీష్ రావు రోడ్డు షోను విజయవంతం చేయాలి

**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 04 (అక్షరం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ ను బలపరుస్తూ నేడు మండలంలో నిర్వహించబోయే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రోడ్ షో ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్తూరి ప్రభాకర్ పార్టీ కార్యకర్తలను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ హరీష్ రావు రోడ్ షో కు ప్రజలు పెద్ద సంఖ్యలో రానున్నట్లు, మండలంలో



ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.



# భద్రాద్రి రాముడి సాక్షిగా

# అన్ని పథకాలు అమలు చేస్తాం



- తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు....
- ఎవరితో పెట్టుకున్నా.. ఖమ్మం జిల్లా ప్రజలతో మాత్రం పెట్టుకోకు కేసీఆర్....
- ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తల దూర్చను
- అసెంబ్లీ ఎన్నికలు సెమీఫైనల్ అయితే.. ఈ పోరు మనకు ఫైనల్ .
- ఇక్కడి ప్రజల ఉత్సాహం చూస్తుంటే ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం సీఎం రేవంత్ రెడ్డి
- మిత్ర పక్షాల ఐక్యతతో రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.04/ అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో యావత్ దేశంలోనే కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాంరెడ్డి రికార్డు బ్రేక్ మెజార్టీతో విజయం సాధిస్తారని ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో నిర్వహించిన జనజాతర సభకు హెలికాప్టర్ ద్వారా కొత్తగూడెం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,తుమ్మల నాగేశ్వరరావు , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి సభ స్థలికి చేరుకున్న ముఖ్యమంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి ఖమ్మం స్థాన%శీ%లో రఘురాం రెడ్డిని నిలిపారని అన్నారు. గతంలో తొలిసారి ఎంపీగా పోటీ చేసిన రావి నారాయణరెడ్డి కి జవహర్ లాల్ నెహ్రూ కంటే ఎక్కువ మెజార్టీ వచ్చిందని, ఇప్పుడు ఖమ్మం స్థానం జాతీయస్థాయిలో అత్యధికంగా మూడు లక్షల మెజారిటీ సాధించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలోనూ.. తరలివచ్చిన వామపక్ష శ్రేణులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం కు గొప్ప చరిత ఉందని,చైతన్యవంతమైనదని, రైతుల హక్కుల మీద ఘనమైన పోరాటాలు చేసిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు మనం సెమీఫైనల్ గా భావించి సక్సెస్ అయ్యామని, ఇక ఫైనల్ పోరు అయిన ఈ లోకసభ ఎన్నికల్లో ఘన విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. గుజరాత్ జట్టుకు నరేంద్రమోదీ కెప్టెన్ అయితే తెలంగాణా టీం కు రాహుల్ గాంధీ కెప్టెన్ కాబట్టి ఫైనల్ దుమ్మురేపి కప్పు గెలవాలి అన్నారు. అంతటా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రజలపైనే ఉందని, మీ రక్తాన్ని చెమటగా మార్చి ముమ్మర ప్రచారం చేయాలని కోరారు. రఘురాం రెడ్డి పక్షాన అండగా ఉ%శీ%టున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడి ప్రజల ఉత్సాహం చూస్తుంటే మీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం అనిపిస్తోంది అని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణా ఉద్యమం మొదలైందే కొత్తగూడెం పట్టణ పాల్వంచ నుంచి అంటూ గుర్తు చేశారు. గత ఎన్నికలను పరిశీలిస్తే.. బీఆర్ఎస్ కపట నాటకాలను ఇక్కడి ప్రజలు నమ్మలేదని తెలిపారు. నామా గెలిస్తే మంత్రి ఎలా అవుతాడు కేసీఆర్.. అంటూ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ నుంచి నామా గెలిస్తే కేంద్ర సంకీర్ణంలో మంత్రి అవుతాడు అని చెప్పిన కేసీఆర్.. బీజేపీ పంచనే ఉన్నావని ఒప్పుకున్నావు కదా అని ప్రశ్నించారు. బోర్లా పడి బొక్కలు విరిగిన కేసీఆర్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి మెత్తానికే పక్కకు నెట్టాలన్నారు.

**రాష్టానికి ముఖ్యమంత్రి నేనే కానీ ఖమ్మం జిల్లాలో నాయకులు కార్యకర్తలే ముఖ్యమంత్రి**

ఈ రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రి అయినా.. ఖమ్మం జిల్లాకు మాత్రం ఇక్కడ ఉన్న అందరూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ముఖ్యమంత్రులు..అని ఆ రోజుల్లోనే దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి చెప్పేవారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకే ఈ శ్రేణులంటే గౌరవం అని అన్నారు. అంత చైతన్యవంతమైన జిల్లా కాబట్టే .. కాలకుర విషం దాచుకున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను ఇప్పటికే ప్రజలు 100 అడుగుల లోతులో పాతి పెట్టారని తెలిపారు. ఎవరితో పెట్టుకున్నా.. ఖమ్మం జిల్లా ప్రజలతో మాత్రం పెట్టుకోకు కేసీఆర్ అంటూ హెచ్చరించారు. మోసకారి బీజేపీని నమ్మొద్దని....ఆనాడు..తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్పుడు తల్లిని చంపి బిడ్డను బతికించారని బీజేపీ కూసిందని, ఇప్పుడు తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. కొత్త ఫ్యాక్టరీ లు, రైల్వే కోచ్ లు రాష్ట్రం అడిగితే కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. భద్రాద్రి రాముడి సాక్షిగా చెబుతున్నా.. అన్నీ పథకాలు అమలు చేస్తాం. రైతు భరోసా పథకం ద్వారా 7.5 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగిందని, మిగతా నాలుగు లక్షల రైతులకు త్వరలోనే రైతు భరోసా ఇస్తామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అప్పులు చేసినా వాటి వడ్డీలు కట్టుకుంటూ.. అందరికీ పథకాలు వర్తింపజేస్తూ, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. ఆగస్టు తొమ్మిది లోపు రైతుల రుణమాఫీ అమలు చేసి తీరతామన్నారు. అప్పుడు ముక్కు నేలకు రాస్తావా..? కేసీఆర్ అని సవాల్ విసిరారు. భద్రాచలం రాముడి సాక్షిగా .. అన్నీ అమలు చేసి చూపుతామని అభయమిచ్చారు.

**సింగరేణిని కాపాడుకుంటాం ఉప ముఖ్యమంత్రి : భట్టి విక్రమార్క**

కేసీఆర్ పాలనలో సింగరేణి సంస్థను నిర్వీర్యం చేశారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థను కాపాడుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా.. సింగరేణి కార్మికుల కోసం రూ. కోటి బీమా పాలసీ తీసుకొచ్చామని ప్రకటించారు. మూసివేసిన థర్మల్ పవర్ స్టేషన్ ని తిరిగి వాడకం లోకి తీసుకొచ్చి, మళ్ళీ వెలుగులు నింపుతామన్నారు. ఎక్కడా కరెంటు కోత లేకుండా సరఫరా చేస్తున్నామని, విపక్షాలు తప్పుడు ప్రచారం ఆపాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఎత్తి వేస్తుందని, వాటి రక్షణకు అంతటా కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి..ఆర్థిక క్రమ శిక్షణ కనిపిస్తోందన్నారు. ఖమ్మం ఎంపీగా రఘురాం రెడ్డిని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో మన జిల్లా పాత్ర ఉండాలని కోరారు. మా ముఖ్యమంత్రిని మీరు అఫ్జాల్ ఢిల్లీకి పిలిపిస్తే భయపడుతుందనుకోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం తప్పని సరిగా పోరాటం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన నినాదానికి యావత్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ పై ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పథకాలు అందిస్తూనే ఉంటుందన్నారు.

**జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తా వ్యవసాయ శాఖ మంత్రి : తుమ్మల**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..రాష్ట్ర పాలన ఎంత బాగుందో చెప్పడానికి పార్లమెంట్ ఎన్నికలే రెఫరెండం అని, ప్రజల ఓట్లే గీటు రాయి అని తెలిపారు. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలు మనం తెచ్చుకోవాలి అంటే కాంగ్రెస్ గెలవాలి అన్నారు. పంట నష్ట పరిహారం కూడా కొద్దీ రోజుల్లోనే ఇస్తామన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు

**కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కి..భారీ మెజారిటీ అందించాలి మంత్రి:పొంగులేటి**

శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్, బీజేపీవి తెర వెనుక డ్రామా అని, బీజేపీ కి బీ టీం గా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. ఖమ్మంలో నామా ను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతాడని కీసీఆర్ చెప్పిన మాటలు బట్టి..వారి తెరవెనుక డ్రామా బయట పడిందన్నారు. అప్పుడు సంక్షేమం మరిచి, ఇప్పుడు కర్ర పట్టుకుని జిల్లాకు వచ్చి అబద్ధాలు ఆడుతూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధీ కుటుంబమైన ఇందిరా గాంధీ మనుమడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు. ఖమ్మం లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కి..భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ బహిరంగ సభలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి , ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు , రాందాస్ నాయక్ ,పాయం వెంకటేశ్వర్లు ,తెల్లం వెంకట్రావు ,మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య తదితర జిల్లా నేతలు , సీపీఐ ,సిపిఎం ,టీజేఎస్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



